RNI No :TELTEL2022/83073

# వేద న్యూస్
దినపత్రిక

వరంగల్ | శుక్రవారం | పేజీలు : 4
సంపుటి : 3, సంచిక : 87 | ఫిబ్రవరి 21, 2025 | వెల : రూ.3-00

www.vedhanews.in

**విలేకరులు కావలెను**

ప్రజా సమస్యల పరిష్కారమే మా ఎజెండా..ఇంత కాలం మేము ప్రచురించిన కథనాలే అందుకు ఉదాహరణ..
నిజమైన, నిఖార్సైన జర్నలిజానికి వేదికగా నిలుస్తున్న 'వేద న్యూస్' తెలుగు దినపత్రికలో నిజాలు రాసి నిఖార్సైన జర్నలిస్టుగా రాణించాలనుకునే వారికి ఇదే మా ఆహ్వానం..

9701923260, 9701920379



# పెద్ద దందాగా పోలీసుల పోస్టింగ్స్?

- అప్రకటిత రేట్లు ఫిక్స్..! ■ ప్రైమ్ ఏరియాలు అయితే రూ.లక్షల్లోనే..
- తిరిగి డబ్బులు రాబట్టుకునేందుకు లంచావతరులుగా కొందరు ఖాకీలు!
- డిపార్ట్‌మెంట్‌కు అవినీతి మరకలు.. ప్రజల్లో పలుచనవుతున్న శాఖ

**వేద న్యూస్, ఫోకస్ టీమ్:**

నాగరిక సమాజంలో పోలీస్ వ్యవస్థ అనేది అత్యంత కీలకం. కాగా, అధికారంలో ఉన్న రాజకీయ పార్టీలు తమ స్వప్రయోజనాల కోసం పోలీసు వ్యవస్థను బలహీనపరచి పోలీస్ శాఖ క్రియాశీలత్వాన్ని తగ్గించేందుకు వెనకడుగు వేయడం లేదు. పోలీస్ శాఖలో ఉద్యోగులు, అధికారుల పోస్టింగులకు అప్రకటిత రేట్లు ఫిక్స్ చేసి వసూళ్లు కొనసాగిస్తున్నట్టుగా సర్వత్రా ప్రజల్లో విస్తృతంగా చర్చనీయాంశమవుతున్న అంశమే. ఓ అధికారికి కోరుకున్న స్థానంలో పోస్టింగు రావాలంటే సదరు ప్రాంత నేతలను ప్రసన్నం చేసుకోవాల్సిందేననే మాటలు తరుచుగా వినబడుతుంటాయి. ఇక ప్రైమ్ ఏరియాల్లో పోస్టింగులు కావాలనుకుంటే రూ.లక్షల్లో ముట్టజెప్పాల్సిందేనట. ఇందుకు సంబంధించిన బేరసారాలు సైతం పకడ్బందీగా జరుగుతుండటం చూస్తే.. 'పోలీసుల పోస్టింగుల్లోనూ ఇంత దందానా?' అని జనం నోరెల్లబెట్టాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. కొన్ని చోట్లయితే పోస్టింగ్ కోసం ప్రజాప్రతినిధులకు రూ.లక్షల్లో డబ్బులిచ్చి వస్తున్నారనే ప్రచారం జోరుగా జరుగుతున్నది. ఇచ్చిన డబ్బులను తిరిగి రాబట్టుకునేందుకు సదరు పోలీస్ అధికారులు కొందరు ప్రజల నుంచి వసూళ్లకు పాల్పడుతున్నారనే ఆరోపణలు సైతం వెల్లువెత్తుతున్నాయి. ఈ క్రమంలోనే అవినీతి నిరోధక శాఖ(ఏసీబీ) అధికారులకు పోలీస్ అధికారులకు పట్టుబడుతుండటం గమనించొచ్చు. పాలకులు పోలీసులను యంత్రాలుగా మార్చేలా తమ విధానాలను అమలు చేయకుండా పోలీస్ శాఖలో పారదర్శకత ఉండేలా చిత్తశుద్ధితో చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు. పోస్టింగు దందాకు సంపూర్ణంగా అడ్డుకట్ట పడినప్పుడే పోలీస్ శాఖలో పారదర్శకత పెరిగి.. అవినీతి క్రమంగా తగ్గుముఖం పడుతుందనే అభిప్రాయాన్ని కొందరు వ్యక్తం చేస్తున్నారు.





## శ్రీ ఉదయ్ హాస్పటల్‌పై ఐఎంఏకు ఫిర్యాదు..!

**వేద న్యూస్, వరంగల్ :**

హనుమకొండ శ్రీ ఉదయ్ మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పటల్‌లో తనకు జరిగిన అన్యాయంపై గురువారం ఇండియన్ మెడికల్ అసోసియేషన్ వరంగల్ జిల్లా జనరల్ సెక్రెటరీ డాక్టర్ అజిత్‌కి బాధితుడు సదానందం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వినతి పత్రంతో జత చేసిన రిపోర్ట్స్ చూసి సానుకూలంగా స్పందించిన ఐఎంఏ వరంగల్ జిల్లా జనరల్ సెక్రెటరీ డాక్టర్ అజిత్ బాధితుడు ఇచ్చిన శ్రీ ఉదయ్ మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పటల్ ఫిర్యాదుపై ఐఎంఏ ఈసీలో చర్చించి పూర్తి స్థాయి విచారణ జరిపిస్తామని హామీ ఇచ్చినట్లు బాధితుడు సదానందం తెలిపారు.

## బాలల హక్కులకు భంగం కలిగించద్దు

- జిల్లా బాలల సంక్షేమ సమితి సభ్యులు డాక్టర్ ఆకులపేల్లి మధు

వేద న్యూస్, వరంగల్ 4లో..

## ప్రమాద బీమాతో జర్నలిస్టులకు ధీమా

- కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్
- టీఎస్ జేయు ఆధ్వర్యంలో జర్నలిస్టులకు ఉచిత ప్రమాద బీమా పత్రాలు అందజేత



**వేద న్యూస్, జనగామ :**

నిరంతరం పని ఒత్తిడిలో ఉండే జర్నలిస్టులకు వ్యక్తిగత ప్రమాద భీమా ఉపయోగపడుతుందని జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. టీఎస్ జేయు రాష్ట్ర అధ్యక్షులు నారగోని పురుషోత్తం గౌడ్ ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్, జాయింట్ సెక్రటరీ రావుల నరేష్, ఆర్గనైజింగ్ సెక్రటరీ నాగరాజు ఆధ్వర్యంలో జనగామ జిల్లా టీఎస్ జేయు యూనియన్ సభ్యులందరికీ ఐదు లక్షల ఉచిత ప్రమాద బీమా సౌకర్యాన్ని అందజేశారు. గురు వారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో దీనికి సంబం ధించిన బీమా పత్రాలను జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ చేతుల మీదుగా సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విధి నిర్వహణలో భాగంగా ఎంతో మంది జర్నలిస్టులు ప్రమాదాలకు గురై ఇబ్బందులు పడుతుంటారు. ఆ సమయంలో వీరికి ప్రమాద బీమా ఎంతగానో ఉపయోగపడు తుందని అన్నారు. జర్నలిస్టులందరికీ ప్రమాద బీమా కల్పిం చడం పట్ల తెలంగాణ జర్నలిస్టు యూనియన్ నాయకులను కలెక్టర్ ఈ సందర్భంగా అభినందించారు. ఈ సందర్భంగా జర్నలిస్టులకు గల పలు సమస్యలను జర్నలిస్టు నాయకులు కలెక్టర్ కు తెలియజేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో జర్నలిస్టులను గుర్తించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీఎస్ జేయూ జనగామ జిల్లా అధ్యక్షులు ఉప్పలంచి నరేందర్, ప్రధాన కార్యదర్శి బొమ్మగాని శ్రీకాంత్ గౌడ్, కోశాధికారి కొన్నే ఉపేందర్, గౌరవ సలహాదారు చిల కిరణ్ కుమార్, గౌరవ అధ్యక్షులు ఎం.శివ కుమార్, యూనియన్ ప్రతినిధులు పి.రాజు, చెల్లోజు నవీన్ చారి, ఓంకార్, ఆఫ్రోజ్, గన్ను కార్తీక్, వినోద్, లక్ష్మయ్య, పాండు, దేశాయ్ రెడ్డి, చిటుకుల అంజయ్య, గండి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## బంగారం చోరీ కేసులో ఇద్దరి అరెస్ట్

**వేద న్యూస్, మడికొండ :**





మడికొండ పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీసులు వాహన తనిఖీలు చేస్తుండగా ఇద్దరు దొంగలను మడికొండ పోలీసులు పట్టుకున్నారు. మడికొండ ఇన్స్పెక్టర్ పి.కిషన్ వెల్లడించిన వివరాల ప్రకారం.. మడికొండ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న అయోధ్యపురం రైల్వే గేట్ వద్ద మడికొండ పోలీసులు వాహన తనిఖీలు చేస్తుండగా ఇద్దరు యువకులు అనుమానస్పదంగా కనిపించారు. వారిని పట్టుకొని వివరాలు అడగడంతో పొంతనలేని సమాధానాలు చెప్పారు.దాంతో క్షుణ్ణంగా తనిఖీ చేయగా దొంగలించిన 240 గ్రామల బంగారం ఉన్నట్టు నిందితులు ఒప్పుకున్నారు. దాంతో అదుపులోకి తీసుకొని విచారించగా ఈ నెల 12న కడిపికొండ లో నివాసం ఉంటున్నా కోట శ్రీనివాస్ ఇంట్లో నుండి దొంగిలించారని ఒప్పుకున్నట్లు తెలపడంతో పారిన అదుపులోకి తీసుకొని వారి నుంచి సుమారు రూ.17 లక్షల విలువ గల బంగారము, రూ.8700 స్వాధీనం చేసుకున్నట్లు సీఐ తెలిపారు. దొంగలను పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన సిబ్బందిని సెంట్రల్ జోన్ డిసిపి షైక్ సలీమా, వరంగల్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా అభినందించారన్నారు. ఈ కార్యక్రమంలో కాజీపేట ఏసిపి తిరుమల్,

మిగతా 4వ పేజీలో..

## పేదల పెన్నిధి పొంగులేటి

- కేబినెట్ మంత్రిగా ఎదిగిన సాధారణ రైతు బిడ్డ శ్రీనివాస్‌రెడ్డి
- 'ప్రజల వద్దకే శ్రీనన్న' కార్యక్రమంతో జనానికి అందుబాటులో..



వేద న్యూస్ , వరంగల్ జిల్లా 4లో..



## భద్రకాళీ అమ్మవారిని దర్శించుకున్న సినీ హీరో గోపిచంద్

**వేద న్యూస్, హన్మకొండ :**

వరంగల్ చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళీ అమ్మవారిని గురువారం ప్రముఖ తెలుగు చిత్ర హీరో గోపీచంద్ దర్శించుకున్నారు. ఆలయానికి విచ్చేసిన గోపీచంద్‌కు ఆలయ సహాయ కమిషనర్,ఈ.ఓ శేషుభారతి స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజానంతరం ప్రధానార్చకులు భద్రకాళి శేషు,అర్చకులు నాగరాజు మహదాశీర్వచనం నిర్వహించి అమ్మవారి శేషవస్త్రాలు బహూకరించి ప్రసాదములు అందజేశారు. అనంతరం టి.ఎన్.జి.ఓ భాగ్యనగర్ హౌజింగ్ సొసైటీ అధ్యక్షులు సత్యనారాయణ గౌడ్ సొసైటీ పాలకవర్గంతో కుటుంబ సమేతంగా విచ్చేసి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో టి.ఎన్.జి.ఓ హనుమకొండ అధ్యక్షులు శ్రీ ఆకుల రాజేందర్, సెక్రెటరీ శ్రీ బైరి సోమయ్య మరియు టి.ఎన్.జి.ఓ కార్యవర్గం తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ వలసదారులను ఎలా గుర్తిస్తారంటే?



వాషింగ్టన్ : అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అక్రమ వలసదారులను ఆ దేశం నుంచి పంపిస్తున్నారు. ఇందుకోసం దేశమంతా స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నారు. ఇప్పటికే వందల మందిని తరలించారు. ఇటీవలే 312 మందితో భారత్‌కు కూడా ఓ విమానం వచ్చింది. ఇందులో గుజరాత్, హరియాణా, పంజాబ్‌లకు చెందిన అక్రమ వలసదారులు ఉన్నారు. వారంతా స్వదేశానికి వచ్చారు. అమెరికా ఎవరిని బహిష్కరిస్తుంది.. మళ్లీ వారు అక్కడకు వెళ్లొచ్చా అన్న సందేహాలు కూడా కలుగుతున్నాయి. అమెరికా నుంచి ఎవరిని బహిష్కరిస్తున్నారనే వివరాలను మైగ్రేషన్ పాలసీ రిపోర్టు కొన్ని వివరాలు వెల్లడించింది. అనధికారికంగా ఉంటున్నవారినే బహిష్కరిస్తారని చాలా మంది భావిస్తున్నారు. అయితే దేశంలో చట్టబద్ధంగా నివసిస్తూ సిటిజన్‌షిప్ పొందని వలసదారులు కూడా కొన్ని పరిస్థితుల్లో బహిష్కరణకు గురికావొచ్చు. అనధికారిక వలసదారులు, అక్రమంగా అమెరికాలోకి ప్రవేశించినవారు, వీసా గడువు ముగిసినా దేశంలో ఉంటున్నవారిని వారి దేశాలకు పంపించవచ్చు. తాత్కాలిక వీసాపై అమెరికాకు వెళ్లి అక్కడే నిబంధనలకు విరుద్ధంగా ఉంటున్నవారిని కూడా బహిష్కరిస్తుంది. అక్రమ వలసదారులే కాకుండా అమెరికాలోని గ్రీన్‌కార్డు హోల్డర్లు, తాత్కాలిక వీసా హోల్డర్లు కూడా బహిష్కరణకు గురికావొచ్చు. అయితే ఈ కోవలోకి వచ్చే వక్తులు నేరాలకు పాల్పడినట్లు నిరూపణ కావాలి. ఈ నేరాలలో తాగి వాహనం నడపడం, అనుమతి లేకుండా ఆయుధాలతో దొరికిపోవడం, డ్రగ్స్ తీసుకోవడం, తిరగడం, హింసాత్మక నేరాలకు పాల్పడడం వంటివి ఉన్నాయిఅనైతిక చర్యలతో కూడిన నేరానికి పాల్పడిన వ్యక్తిని బహిష్కరించడానికి రెండు మార్గాలు ఉన్నాయి. మొదటిది అమెరికాలో నివసించిన మొదటి ఐదేళ్లలో అనైతికంగా భావించే నేరానికి పాల్పడడం, రెండోది వేర్వేరు కేసుల్లో రెండు లేదా అంతకన్నా ఎక్కువ అనైతిక నేరాలకు పాల్పడడం, రెండోదానికి కాలపరిమితి లేదు. అయితే అనైతిక చర్యలతో కూడిన నేరం అంటే ఏమిటో స్పష్టమైన నిర్వచనం లేదు. ఈ విషయంపై అమెరికా కోర్టులు ఎప్పటికప్పుడు తమ అభిప్రాయాలను వెల్లడిస్తున్నాయి. వీటిలో మోసం, వ్యక్తులు లేదా ఆస్తికి హాని కలిగించే ఉద్దేశం, మరణ లేదా దోపిడీకి కారణమయ్యే వారు, భార్యాభర్తల మధ్య హింస మొదలైనవి. అమెరికా ఇమిగ్రేషన్, కస్టమ్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ (ఐసీఈ)కు చెందిన ఎన్‌ఫోర్స్‌మెంట్ అండ్ రిమూవల్ ఆపరేషన్స్ (ఈఆర్వో) అధికారులు ఆ దేశంలో వలస చట్టాలను అమలు చేసే పనిలో ఉంటారు. ఈ అధికారులు నేషనల్ సెక్యూరిటీ వ్యవహారాలు చూస్తుంటారు. ఇమిగ్రేషన్ అమలు ప్రక్రియ అన్ని దశలను ఈఆర్వో నిర్వహిస్తుంది. ఇమిగ్రేషన్ అమలు ప్రక్రియ అన్ని దశలను ఈఆర్వో నిర్వహిస్తుంది. బహిష్కరణకు అర్హత ఉన్నవారి గుర్తింపు, అరెస్టు, నిర్బంధం, వారి దేశాలకు పంపిచే ప్రక్రియ తదితరాలు ఉంటాయి.ఇక బహిష్కరణకు అర్హులైన వ్యక్తులను గుర్తించడానికి లక్ష్య(టార్గెటెడ్), గూఢచార కార్యకలాపాలను ఈఆర్వో నిర్వహిస్తుంది. క్రిమినల్ అరెస్ట్ వారెంట్‌లను అమలుఏయడం, బహిష్కరణకు అర్హత ఉన్న వ్యక్తుల అరెస్టులతోపాటు ఇమ్మిగ్రేషన్ సంబంధిత క్రిమినల్ చర్యల కోసం ప్రాజిక్యూషన్ ప్రారంభించే అధికారం ఈఆర్వోకు ఉంది. ఈఆర్వో విభాగం అదుపులోకి తీసుకున్న వ్యక్తులను ప్రధానంగాఎండు వర్గాలుగా విభజిస్తారు. ఒకటి అమెరికా పౌరసత్వం ఉన్నవారు, రెండోది అమెరికాలో వారి నేర చరిత్ర ఆధారంగా నిర్ణయిస్తారు..

**అమెరికాలో అమ్మకానికి ఇళ్లు.. 90 రోజుల్లో 1200 ఇళ్లు**


అగ్రరాజ్యం అమెరికా 47వ అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ ఎన్నికయ్యారు. జనవరి 20న ఆయన బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు చేపట్టిన మొదటి రోజు నుంచే ఆయన ఎన్నికల హామీలు నెరవేర్చడంపై దృష్టిపెట్టారు. ఈ క్రమంలోనే మేక్ అమెరికా గ్రేట్ ఎగ్రై న్ నినాదంతో ముందుకు వెళ్తున్నారు. ట్రంప్ నిర్ణయాలతో ప్రపంచ దేశాలు ఇబ్బంది పడుతున్నాయి. ప్రధానంగా అక్రమ వలసదారులను ఖైదీల్లా స్వదేశాలకు పంపుతున్నారు. జన్మతః సిటిజన్‌షిప్ రద్దు చేశారు. మరోవైపు కెనడా, మెక్సికో, చైనా దిగుమతులపై 25 శాతం సుంకాలు విధించారు. స్టీల్, అల్యూమినియం దిగుమతిపైనా భారీగా పన్ను విధించారు. ట్రంప్ నిర్ణయాలతో ప్రపంచదేశాలతోపాటు అమెరికాలో ఉంటున్న విదేశీయులు ఇబ్బంది పడుతున్నారు. ఆ దేశ ప్రజలు కూడా భయపడుతున్నారు. దీంతో వాషింగ్టన్ డీసీలో రియల్ ఎస్టేట్ మార్కెట్ పతనం అవుతోంది. దీంతో వేల ఇళ్లను అమ్మకానికి ఉంచారు.అమెరికా రాజధాని వాషింగ్టన్ డీసీలో 14 రోజుల్లో 4,271 కన్నా ఎక్కువ ఇళ్లను అమ్మకానికి ఉంచారు. ఈవిషయాన్ని ఒక ఎక్స్ యూజర్ సోషల్ మీడియాలో పోస్టు చేశాడు. ఎలుకలు పారిపోతున్నాయి. అనికాప్షన్ ఇచ్చాడు. నగరవాసులు తమ వసుత్వులు సర్దుకుని సామూహికంగా నగరం విడిచి వెళ్లిపోతున్నారని తెలిపారు. ఈ వలసలకు కారణం ఎలాన్ మస్క్ నేతృత్వంలోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫిషియన్సీ అని స్థానికులు చెబుతున్నారు. నగరంలో, చుట్టుపక్కలక అమ్మకానికి ఉన్న 14,825 ఇళ్లను చూపించే ఫొటోలు కూడా సోషల్ మీడియాలో షేర్‌చేశారు. నగరంలో 500లకుపైగా ఇళ్లు, రూ.8 కోట్లకన్నా ఎక్కువ ధరకు అమ్మకానికి ఉన్నాయి వెల్లడించారు. అమెరికన్లను సురక్షితంగా ఉంచే విధానాలపై పనిచేసే థింక్ ట్యాంక్ అయిన సెంటర్ ఫర్ సెక్యూరిటీ పాలసీలో పనిచేస్తున్న సీనియర్ విశ్లేషకుడు తెలిపారు.ఆన్‌లైన్ రియల్ ఎస్టేట్ మార్కెట్ ప్లేస్ అయిన జిల్లోలో అమ్మకానికి ఉన్న ఇళ్ల జాబితాను మరో ఎక్క యూజర్ షేర్ చేశాడు. ఏడు రోజుల్లో 201, 14 రోజుల్ల 378, 30 రోజుల్లో 706, 90 రోజుల్లో 1,198 కొత్త ఇళ్లు అమ్మకానికి వచ్చినట్లు వివరించాడు. దీనికి సంబంధించిన కొన్ని ఫొటోలను కూడా ఎక్స్‌లో పోస్టు చేశాడు. అక్రమ వలసదారులను తరలిస్తుండడంతో వారంతా అప్పటికే కొనుగోలు చేసిన ఇళ్లను అమ్మకానికి పెట్టి వెళ్లిపోతున్నారు. దీంతో ఇళ్ల అమ్మకాలు పెరుగుతున్నాయి.

# వంశీ ఎదుగదల చూడలేక అరెస్ట్

విజయవాడ : వల్లభనేని వంశీపై చంద్రబాబు, లోకేష్ కుట్ర చేశారని.. వారి సామాజికవర్గం నుంచి వల్లభనేని వంశీ రాజకీయంగా ఎదురుగుతున్నారని కుట్ర చేసి జైల్లో పెట్టారని వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆరోపించారు. గన్నవరం టీడీపీ ఆఫీసుపై దాడి చేసిన కేసులో ఫిర్యాదుదారు అయిన సత్యవర్ధన్ ను కిడ్నాప్ చేసి బెదిరించి కేసు విత్ డ్రా చేసుకునేలా చేశారన్న కేసులో అరెస్టు అయి రిమాండ్ లో వంశీని జగన్ పరామర్శించారు.ఆ తర్వాత మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా కీలక వ్యాఖ్యలు చేశారు. గన్నవరంలో తెలుగు దేశం పార్టీ ఆఫీసుపై దాడి పట్టాబి వల్ల జరిగిందన్నారు. పట్టాభి వైసీపీ ఆఫీసుపైకి దాడి చేయడానికి మనుషులతో బయలుదేరారని అన్నారు. పట్టాభి రెచ్చగొట్టడం వల్లనే టీడీపీ ఆఫీసుపై దాడి జరిగిందని .. వంశీని ఆయనే రెచ్చగొట్టారని జగన్ అన్నారు. ఆ దాడి కేసులో కేసు కావాలనే సత్యవర్ధన్ తో పెట్టించారని ఆరోపించారు. గన్నవరంలో దాడి జరిగింది కిడయాల సీతారామయ్య అనే వ్యక్తి బిల్డింగ్ పై అన్నారు. అయితే అందులో టీడీపీ ఆఫీసు ఉంది. టీడీపీ ఆఫీసులో కంప్యూటర్ ఆపరేటర్ గా పని చేస్తున్న సత్యవర్ధన్ ఈ కేసు పెట్టారు. అయినా ఎస్సీ సామాజికవర్గానికి చెందిన వయక్తి కావడంతో కేసు ఆయనతో పెట్టించారని.. కడియాల సీతారామయ్య ఎస్సీ, ఎస్టీ కనీసం బీసీ కాదని జగన్ ఆరోపించారు.పోలీసులు పెట్టిన కేసులో వల్లభనేని వంశీ పేరే లేదని జగన్ స్పష్టం చేశారు. టీడీపీ ప్రభుత్వం రాగానే కేసును రీఓపెన్ చేశారని ఆరోపించారు. వంశీకి బెయిల్ రాకూడదని.. నెలల తరబడి జైల్లో ఉంచేలా కేసులు పెట్టారని ఆరోపించారు. కూటమి పాలనలో ప్రజాస్వామ్యం ఖూనీ అయిందని జగన్ ఆరోపించారు. పోలీసులు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని.. వారు టోపీ మీదున్న మూడు సింహాలకు సెల్యూట్ చేయాలన్నారు. చంద్రబాబుకు సెల్యూట్ చేయవద్దని చెప్పుకొచ్చారు.

అధికారంలోకి వచ్చాక తప్పు చేసిన ఏ ఒక్క అధికారినీ వదిలి పెట్టబోమన్నారు. తప్పు చేసిన వారు సప్త సముద్రాల అవతల ఉన్నా.. రిటైర్ అయినా.. బట్టలూడదీసి నిలబెడతామని జగన్ హెచ్చరించారు. ప్రజలు, దేవుడు శిక్షించే రోజు దగ్గరలోనే ఉందన్నారు. వైసీపీ ఆఫీసు వద్దకు కొడాలి నాని సహా చాలా మంది సీనియర్ నేతలు వచ్చారు. కార్యకర్తలను పోలీసులు కంట్రోల్ చేయకపోవడంతో వారు జగన్ మీడియాతో మాట్లాడుతున్న ప్రాంతానికి వచ్చారు. మాట్లాడుతున్న సమయంలో నినాదా?ల చేస్తూ ఆటంకం కలిగించారు

# భూ వివాదాలను చాకచక్యంగా పరిష్కరించాలి



రాయచోటి : ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) ద్వారా మరియు రెవెన్యూ సదస్సులో ప్రజల నుండి స్వీకరించిన అర్జీలపై నిర్లక్ష్యం వీడి. త్వరితగతిన అర్జీదారుల సమస్యలను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి రెవెన్యూ సిబ్బందిని ఆదేశించారు. మంగళవారం సుండుపల్లి తహసీల్దార్ కార్యాలయాన్ని కలెక్టరు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మండలంలో నిర్వహించిన పిజిఆర్ఎస్ మరియు రెవిన్యూ సదస్సుల్లోప్రజల నుండి అందిన అర్జీల పరిష్కారం ప్రగతిపై తహసీల్దార్, ఆర్ఐ, మండల సర్వేయర్, విఆర్ఓ, విఆర్ఏలతో సమీక్షించారు. ఇందులో భాగంగా.. భూమి సమస్యలపై సదస్సులో వచ్చిన మొత్తం అర్జీలు ఎన్ని, పరిష్కరించినవి ఎన్ని, పెండింగ్లో ఉన్నవి ఎన్ని అని తాసిల్దార్ ను కలెక్టర్ ప్రశ్నించగా... మండలంలో మొత్తంగా భూమి సమస్యలపై 506 దరఖాస్తులు వచ్చాయని, వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తున్నట్లు తహసీల్దార్ దైవాదీనం కలెక్టరుకు వివరించారు. గ్రామాలలో అంశాల వారీగా అర్జీలు పెండింగ్ ఉండడానికి గల కారణాలను విఆర్ఓ, విఆర్ఏ లను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. రెవెన్యూ సదస్సుల్లో అందిన అర్జీలను క్షేత్రస్థాయిలో విచారణ చేసి అర్హత మేరకు వేగంగా పరిష్కరించాలని సూచించారు. ఈ సందర్భంగా అర్జీల పరిష్కారంలో శ్రద్ధ చూపకుండా ప్రగతిలో వెనకబడిన తిమ్మసముద్రం, జి రెడ్డిగారిపల్లి, ముడుంపల్లి, బాగంపల్లి వీఆర్ఓ, వీఆర్ఏలకు షోకాస్ నోటీసులు జారీ చేస్తున్నామన్నారు. మూడు రోజులు లోపల ప్రగతి చూపకపోతే తప్పనిసరిగా శాఖా పరంగా వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కలెక్టరు మాట్లాడుతూభూ వివాదాలకు శాశ్వత పరిష్కారం చూపేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రెవిన్యూ సదస్సులను ఏర్పాటు చేసింది. ప్రభుత్వ లక్ష్యాలను చేరుకోవడం మన అందరి బాధ్యత. ఈ సదస్సులో వచ్చిన మొత్తం అర్జీలను నాణ్యతగా పరిష్కరించడమే అధికారుల లక్ష్యం కావాలి. ఇంకను పెండింగ్ ఉన్న వాటిని అంశం వారీగా ఎస్ఎల్ఏ పరిధి లోగా పరిష్కరించాలని సూచించారు. వచ్చిన అర్జీలలో మ్యూటేషన్స్, అసైన్మెంట్, ఆర్ఓఆర్, భూసేకరణ, దారి సమస్యలు, ఫౌతి కేసులు, అన్నదమ్ముల భాగ పరిష్కారాలు, డిస్ప్యూట్స్, సివిల్ కేసులు తదితరాలను సమీక్షించి... తీసుకోవల్సిన చర్యలపై దిశా నిర్దేశం చేశారు. క్షేత్ర స్థాయికి వెళ్తే భూసేకరణ, దారి సమస్యలు త్వరగా పరిష్కారం అవుతాయన్నారు. 3 రోజుల్లో దారి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలని చెప్పారు. అర్హులకు ఖచ్చితంగా న్యాయం జరగాలి. అర్జీల పరిష్కారంలో నాణ్యత, వేగం రెండూ ముఖ్యం. పరిష్కరించలేని అర్జీలకు వాస్తవ కారణాలతో స్పష్టమైన నివేదిక రూపొందించి అర్జీలను పరిష్కరించాలని చెప్పారు. మండలంలో ప్రభుత్వ భూములను ఎక్కడైనా ఆక్రమణ జరిగినట్లు గుర్తిస్తే వెంటనే తొలగించి స్వాధీనం చేసుకోవాలని సూచించారు. తప్పనిసరిగా ప్రభుత్వ భూములకు వాటికి రక్షణ కల్పించాలన్నారు. అనంతరం వివిధ అంశాలలో తగు సూచనలు జారీ చేశారు.అనంతరం సుండుపల్లె-3 పరిధిలో యర్రగుట్ట ప్రాంతంలో స్మశాన వాటిక ఏర్పాటు నిమిత్తం క్షేత్రస్థాయిలో కలెక్టర్ స్థల పరిశీలన చేశారు. స్మశాన వాటికకు భూమి కేటాయించాలని గ్రామస్తులు కోరుతున్నట్లు తాసిల్దార్ కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ఇందుకు అక్కడ 1.18 ఎకరాల భూమి అందుబాటులో ఉన్నట్టు తాసిల్దార్ వివరించారు. దీనిపై కలెక్టర్ సానుకూలంగా స్పందిస్తూగ్రామస్తుల సౌకర్యార్థం అదే ప్రాంతంలో స్మశాన వాటిక నిమిత్తం భూమి కేటాయింపునకు ప్రతిపాదనలు సమర్పించాలని సూచించారు. అలాగే ఆ ప్రాంతంలో మట్టి అక్రమంగా తరలిస్తున్నట్టు దృష్టికి వచ్చిందని.. అలాంటి వారిపై ఎఫ్ ఐ ఆర్ నమోదు చేయాలని కూడా తాసిల్దార్ ను కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఆర్ఐ, మండల సర్వేయర్, విఆర్ఓ, విఆర్ఏ లు, రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.అనంతరం రాజంపేట నియోజకవర్గం లోని సుండుపల్లె తహసిల్దార్ కార్యాలయాన్ని కలెక్టర్ శ్రీధర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పలు రెవిన్యూ రికార్డులను పరిశీలించారు. పిజిఆర్ఎస్ ద్వారా మరియు మండలంలో నిర్వహించిన రెవిన్యూ సదస్సులలో ప్రజల నుండి వివిధ సమస్యలపై అందిన అర్జీల పరిష్కారం ప్రగతిపై తహసీల్దార్, ఆర్ఐ, మండల సర్వేయర్, విఆర్ఓలతో కలెక్టర్ సమీక్షించారు

# ఆసియాను శాసిస్తున్న ఇండియన్ బిలీయనీర్స్

న్యూఢిల్లీ : ఆసియాలోని సంపద చార్టులలో భారతీయులు ఆధిపత్యం చెలాయిస్తున్నారు. రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముఖేష్ అంబానీ కొన్నేళ్లుగా అగ్రస్థానంలో ఉంటున్నారు. తాజాగా ఈ జాబితాలో పలు భారతీ కుటుంబాలు కూడా చేరాయి.ప్రపంచంలో అత్యంత ధనవంతుడు టెస్లా, స్పేస్ ఎక్, ఎక్స్ సీఈవో ఎలాన్ మస్క్ ప్రస్తుతం డోస్ చైర్‌పర్సన్‌గా కూడా ఉన్నారు. ఆయనతో అనేక మంది పోటీ పడుతున్నారు. కానీ, రెండేమూడేళ్లుగా మస్కే అగ్రస్థానంలో ఉంటున్నారు. ఇక ఆసియా ధనవంతుల్లో రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముఖేష్ అంబానీ టాప్ వన్‌లో ఉన్నారు. ఆయనతో అనేక మంది పోటీ పడుతున్నా.. అగ్రస్థానంలో అంబానీ కుటుంబమే ఉంది. తాజాగా బ్లూమ్‌బెర్గ్ ఆసియాలో అత్యంత సంపన్నులైన 20 జాబితా విడుదల చేసింది. ఇందులో ఆరుగురు భారతీయులు ఉన్నారుఅంబానీ కుటుంబం 90.5 బిలియన్ డాలర్ల సంపదతో బ్లూమ్‌బెర్గ్ చార్టులలో అగ్రస్థానంలో ఉంది. ఈ కుటుంబానికి చెందిన ప్రధాన సంస్థ రిలయన్స్ ఇండస్ట్రీస్. దివంగత పారిశ్రామికవేత్త ధీరూభాయ్ అంబానీ కుమారుడు ముఖేష్ అంబానీ నేతృత్వంలో ఈ సంస్థ ఉంది. అతని నివాసం, 27 అంతస్తుల భవనం, ప్రపంచవ్యాప్తంగా అత్యంత ఖరీదైన ప్రైవేట్ నివాసంగా పిలువబడుతుంది.జాబితాలో రెండోస్థానంలో థాయిలాండ్‌లోని చీరవనాంట్ కుటుంబం, మొత్తం సంపద 42.6 బిలియన్ డాలర్లు. ఇది అంబానీల సంపదలో సగం కంటే తక్కువ. ఈ కుటుంబం ఆహారం, రిటైల్ మరియు టెలికాం యూనిట్లను నిర్వహించే చారోయెన్ పోక్‌ఫాండ్ గ్రూప్‌ను కలిగి ఉంది. బ్యాంక్ సెంట్రల్ ఆసియాతో వారి విజయం, పొగాకు వ్యాపారంతో వారి ప్రారంభం కారణంగా ఇండోనేషియాకు చెందిన హార్టోనో కుటుంబం 42.2 బిలియన్ల డాలర్ల సంపదతో తదుపరి స్థానంలో ఉంది. జాబితాలో నాల్గవ స్థానంలో భారతదేశానికి చెందిన మిస్త్రీ కుటుంబం ఉంది, ఈ కుటుంబం సంపద 37.5 బిలియన్ల డాలర్లు. ఈ కుటుంబానికి చెందిన షాపూర్జీ పల్లోంజీ గ్రూప్ ఇంజనీరింగ్ నిర్మాణంతో సహా బహుళ రంగాలలో పనిచేస్తుంది. భారతదేశంలోని అతిపెద్ద సమ్మేళన సంస్థలలో ఒకటైన టాటా గ్రూప్‌లో ఈ కుటుంబం గణనీయమైన వాటాను కలిగి ఉంది.ఐదవ స్థానంలో హాంకాంగ్‌లోని అతిపెద్ద రియల్ ఎస్టేట్ డెవలపర్‌లలో ఒకటైన సన్ హంగ్ కై ప్రాపర్టీస్‌ను కలిగి ఉన్న హాంకాంగ్‌కు చెందిన క్వాక్ కుటుంబం ఉంది. ఈ కుటుంబ సంపద 35.6 బిలియన్ల డాలర్లుతైవాన్‌కు చెందిన త్సాయ్ కుటుంబం 30.9 బిలియన్ల డాలర్లతో ఆరవ స్థానంలో ఉంది. ఈ కుటుంబ సంపద ప్రధానంగా కాథే లైఫ్ ఇన్సూరెన్స్ మరియు ఫుబన్ ఇన్సూరెన్స్ నుండి వచ్చింది, అదే సమయంలో రియల్ ఎస్టేట్ మరియు టెలికాం వంటి ఇతర రంగాలలోకి కూడా విస్తరించింది.భారతదేశానికి చెందిన జిందాల్ కుటుంబం 28.1 బిలియన్ల డాలర్ల నికర విలువతో ఏడవ స్థానంలో ఉంది. ఇది ఉక్కు, శక్తి, సిమెంట్ మరియు క్రీడలు వంటి రంగాలలో వ్యాపార ప్రయోజనాలను కలిగి ఉన్న ప్రసిద్ధ ??క జిందాల్ గ్రూప్‌ను కలిగి ఉంది.థాయ్‌లాండ్‌కు చెందిన యూవిధ్య కుటుంబం ఎనిమిదో స్థానంలో నిలిచింది, వీరికి టీసీపీ గ్రూప్ ఉంది. వీరి సంపద 25.7 బిలియన్ల డాలర్లు. ఈ గ్రూప్ రెడ్ బుల్ అనే ఎనర్జీ డ్రింక్‌ను ప్రపంచవ్యాప్తంగా మార్కెట్ చేస్తుంది.బిర్లా కుటుంబం జాబితాలో తొమ్మిదవ స్థానంలో ఉంది. 23.0 బిలియన్ల డాలర్ల నికర విలువతో, ఆదిత్య బిర్లా గ్రూప్ ఆర్థిక సేవలు, మెటల్ మరియు రిటైల్ వంటి పరిశ్రమలలో ఆసక్తిని కలిగి ఉంది.శామ్‌సంగ్‌ను నడుపుతున్న దక్షిణ కొరియాకు చెందిన లీ కుటుంబం 22.7 బిలియన్ల డాలర్ల సంపదతో జాబితాలో పదవ స్థానంలో నిలిచింది.అలాగే, బజాజ్, హిందూజా కుటుంబాలు వరుసగా 20.1 బిలియన్లు 15.2 బిలియన్ల డాలర్ల నికర విలువతో ప్రపంచ వ్యాపార వేదికపై భారతదేశం ప్రభావాన్ని ప్రదర్శిస్తూ టాప్ 20లో ఉన్నాయి.

# 3 కాకపోతే 30 కేసులు పెట్టుకోండి

విజయవాడ: ఏపీలో రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తోందని, అందులో భాగంగా తమ పార్టీ నేతలను అరెస్ట్ చేస్తున్నారని వైసీపీ నేతలు ఆరోపిస్తుంటారు. అయితే విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ చెప్పే రెడ్ బుక్ గురించి మాజీ మంత్రి కొడాలి నాని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తాను రెడ్ బుక్ చూడలేదు అని, అందులో తన పేరు ఉందో లేదో తెలియదంటూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారుమాజీ సీఎం జగన్ గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీతో ములాఖత్ అయ్యేందుకు వచ్చిన సమయంలో కొడాలి నాని సైతం జైలు వద్దకు వచ్చారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ.. గతంలో తమ ప్రభుత్వం కాబట్టి యాక్టివ్ గా మాట్లాడాం, ఇప్పుడు మా ఉద్యోగాలు పోయాయి (ఎమ్మెల్యేలుగా ఓడిపోయాం) ఇంకేం మాట్లాడతాం?. ఈ అరెస్టులు ఇవన్నీ చాలా చిన్న విషయాలన్న కొడాలి నాని, తమ మీద 3 కాకపోతే 30 కేసులు పెట్టుకోండి అంటూ కూటమి ప్రభుత్వానికి సవాల్ విసిరారువిజయవాడ జిల్లా సబ్ జైల్ లోపలికి మాజీ మంత్రులు, వైసీపీ కీలక నేతలు కొడాలి నాని, పేర్ని నానికి జైలు అధికారులు అనుమతి నిరాకరించారు. నేటి ములాఖత్ లో వల్లభనేని వంశీని జైలులోకి వెళ్లి పరామర్శించేందుకు అనుమతి నిరాకరించారు. మాజీ సీఎం జగన్ తో కలిసి జైల్లోకి వెళ్లేందుకు సింహాద్రి రమేష్ ను అనుమతించారు. అయితే ములాఖత్ లో వంశీని కలిసేందుకు జగన్ తో పాటు పేర్ని నాని, కొడాలి నాని పేర్లు ఇచ్చినట్లు సమాచారం. కానీ సెక్యూరిటీ కారణాలతో కొడాలి నాని, పేర్ని నానికి జైలు అధికారులు అనుమతి ఇవ్వలేదని సమాచారం.వైసీపీ ఐదేళ్ల పాలలో తప్పు చేసిన వారి పేర్లను తన రెడ్ బుక్ లో నోట్ చేసుకుంటున్నానని గతంలో నారా లోకేష్ పలుమార్లు అన్నారు. అయితే అప్పుడు అధికారంలో ఉన్న వైసీపీ నేతలు లోకేష్ మాటల్ని అంతగా పట్టించుకోలేదు. కానీ ఏపీలో వైసీపీ ఘోర పరాజయం, అద్భుత విజయంతో కూటమి అధికారంలోకి వచ్చాక పరిస్థితులు మారిపోయాయి.

వైసీపీ హయాంలో జరిగిన దారుణాలు, అక్రమ కేసులపై ఫోకస్ చేస్తున్నాం.. వారి అవినీతిని బయటకు తీస్తామని నారా లోకేష్ సహా టీడీపీ అన్నారు. ఈ క్రమంలో ఇటీవల గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ అరెస్టయ్యారు. నెక్ట్స్ అరెస్ట్ అయ్యేది కొడాలి నానినే అని, రెడ్ బుక్ లో ఆయన పేరు ఉందని టీడీపీ నేతలు వైరల్ చేశారు. త్వరలోనే నారా లోకేష్ రెడ్ బుక్ లో కొడాలి నాని పేరు తీస్తారని, మాజీ మంత్రి అరెస్ట్ తప్పదని కూటమి నేతలు చేసిన కామెంట్లపై తాజాగా ఆయన స్పందించారు. తనకు ఏ రెడ్ బుక్ గురించి తెలియదని, తన పేరు ఉందో లేదోనన్నారు.

# సిద్ధిఖ్‌కు బిగిస్తున్న ఉచ్చు

తిరువనంతపురం : మలయాళ సినిమా ఇండస్ట్రీలో హేమ కమిటీ సృష్టించిన ప్రకంపనలు ఇంకా తగ్గట్లేదు. చిత్ర పరిశ్రమలో పని చేసే మహిళలపై జరిగే వేధింపులను హేమ కమిటీ బయట పెట్టిన సంగతి తెలిసిందే. అందులో ఇండస్ట్రీలో పెద్దలుగా చెప్పుకునే ఎంతోమంది పేర్లు బయటపడ్డాయి. ఆ పేర్లలో ప్రముఖ మలయాళ నటుడు సిద్ధిఖీ పేరు కూడా ఉంది. ఓ మహిళ అవకాశాల ఆశ చూపి సిద్ధిఖీ తనపై అఘాయిత్యానికి పాల్పడ్డాడని కంప్లైంట్ ఇవ్వడంతో, ఆయనపై కేసు నమోదు అయింది. ఈ నేపథ్యంలోనే తాజాగా సిట్ అధికారులు ఆయనకు వ్యతిరేకంగా సాలిడ్ ఎవిడెన్స్ ను సంపాదించారని సమాచారం.డిసెంబర్ 6న సిద్ధిఖీ లైంగిక వేధింపుల కేసులో అరెస్టయ్యాడు. 2016లో ఒక నటి తనపై అతను లైంగిక వేధింపులకు పాల్పడ్డాడని ఆరోపించిన నేపథ్యంలో ఆగస్టు 2024లో కేసు నమోదయింది. అతనిపై సెక్షన్ 376 అత్యాచారం, 506 క్రిమినల్ బెదిరింపు వంటి సెక్షన్ల కింద ఎఫ్ఐఆర్ ఫైల్ అయ్యింది. ఈ ఆరోపణ తర్వాత సిద్ధిఖీ అసోసియేషన్ ఆఫ్ మలయాళ మూవీ ఆర్టిస్ట్ జనరల్ సెక్రటరీ పదవికి రాజీనామా చేశారు. అయితే జస్టిస్ హేమా కమిటీ నివేదిక తర్వాత సిద్ధిఖీ కేసు నమోదు అయింది.ఈ నేపథ్యంలోనే సిద్ధిఖీ కేసును పరిశీలించడానికి సిట్ ను నియమించారు అధికారులు. తాజా సమాచారం ప్రకారం పోలీసులు సిద్ధిఖీకి వ్యతిరేకంగా బలమైన ఆధారాలను సేకరించినట్టు తెలుస్తోంది. ఛార్జ్ షీట్ ప్రకారం సిద్ధిఖీ సినిమా చర్చల ముసుగులో సదరు నటిని తిరువనంతపురం లో ని మస్కాట్ హోటల్ కి రప్పించాడు. దురుద్దేశంతో ఉన్న సిద్ధిఖీ హోటల్ గదిలోనే లైంగిక వేధింపులకు పాల్పడ్డట్టు కోర్టుకు సమర్పించిన నివేదికలో పేర్కొన్నారు. తాజా రిపోర్ట్ లో కూడా ఇదే వాదన ప్రస్తావించినట్టు తెలుస్తోంది.నిజానికి జస్టిస్ హేమ కమిటీ రిపోర్ట్ బయటకు రాకముందే సదరు నటి తనపై జరిగిన దాడి గురించి మాట్లాడిందని చూపించే ఆధారాలను సిట్ బయట పెట్టినట్టు తెలుస్తోంది. కానీ ఆమెకు సినిమా ఇండస్ట్రీలో పెద్దగా పేరు లేకపోవడం వల్ల సిద్ధిఖీ ఆమెకు అవకాశాలు లేకుండా చేస్తానని బెదిరించాడని తెలుస్తోంది. ఇక సిట్ తమ పరిశోధన ఫలితాలను కోర్టుకు సమర్పించడానికి సిద్ధంగా ఉన్నారని, కానీ క్రైమ్ బ్రాంచ్ ఉన్నతాధికారుల అనుమతి కోసమే ఎదురు చూస్తున్నట్టు తెలుస్తోంది. మొత్తానికి సిద్ధిఖీ దోషి అని సిట్ నమ్ముతున్నట్టు సమాచారం.ఘటన 2016 జనవరి 28న జరిగింది. అదే టైంలో 'సుఖమైరికట్టే' ప్రీమియర్ కోసం తిరువనంతపురంలో ఉన్నప్పుడు సిద్ధిఖీ ఆ హోటల్లో బస చేసినట్టు నిర్ధారించే సాక్ష్యాలు, డిజిటల్ ఆధారాలు రెండిటినీ ఛార్జ్ షీట్ లో దాఖలు చేశారు. అంతేకాకుండా ఈ ఘటన జరిగిన తర్వాత నటి కొచ్చిలోని ఓ హాస్పిటల్ లో వైద్య సహాయం కోరిందని, ఆ డాక్టర్ కూడా ఇప్పుడు తన స్టేట్మెంట్ ను ఇచ్చినట్టు కన్ఫర్మ్ చేసింది సిట్.మరో వైపు సిద్ధిఖీ న్యాయవాదులు అప్పుడే అఘాయిత్యం జరిగి ఉంటే, ఆ నటి 8 సంవత్సరాలు ఎందుకు మౌనంగా ఉండి పోయిందని ప్రశ్నిస్తున్నారు. హేమ కమిటీ నివేదిక తర్వాత ఆమె ఈ విషయాన్ని వెలుగులోకి తెచ్చిందని వాదిస్తున్నారు. అయితే సిద్ధిఖీ మాత్రం తనపై వచ్చిన ఆరోపణలను ఖండించారు

# ఇష్టంగా కష్టపడి చదివితే మెరుగైన భవిష్యత్తు

కోరుట్ల : ప్రతి విద్యార్థి ఇష్టంగా కష్టపడి చదివితే మంచి భవిష్యత్తు లభిస్తుందని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అన్నారు.నియోజకవర్గంలోని మెట్ పల్లి పట్టణంలోని నరేందర్ రెడ్డి గార్డెన్స్ లో ఏర్పాటు చేసిన నరేంద్ర జూనియర్ కళాశాల ఫేర్వెల్ పార్టీ వేడుకల్లో ముఖ్య అతిథిగా కోరుట్ల ఎమ్మెల్యే డా.కల్వకుంట్ల సంజయ్ పాల్గొని ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు క్రమశిక్షణ పట్టుదలతో చదివి మంచి మార్కులు తెచ్చుకొని కళాశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకువచ్చి ఉజ్వల భవిష్యత్తుకు బాట వేసుకోవాలన్నారు.యువత చేతుల్లోనే రాష్ట్ర,దేశ భవిష్యత్తు ఉందని, రాష్ట్ర,దేశ నిర్మాణంలో యువత భాగస్వామ్యనీ కావాలని సూచించారు.విద్యార్థులు జీవితంలో ఉన్నత స్థాయికి ఎదిగితే గురువులకు గౌరవంతో పాటు తల్లిదండ్రుల ఆకాంక్ష నెరవేర్చినట్లేనని అన్నారు.గొప్ప ప్రయోజకులుగా విద్యార్థులను తీర్చిదిద్దేందుకు కళాశాల యాజమాన్యం బాటలు వేయాలని విద్యార్థులంతా ఒక లక్ష్యం ఏర్పరచుకొని వాటిని నెరవేర్చుకునే దిశగా పని చేయాలని తెలిపారు.. కులం,మతం అంటూ ఎలాంటి కక్షలకు పోకుండా అందరూ స్నేహభావంతో మెలగాలని ఎమ్మెల్యే సూచించారు.రానున్న రోజుల్లో జరగబోయే పరిక్షల్లో మంచి మార్కులు సాధించి భవిష్యత్ లో ఉన్నత శిఖరాలు ఆధిరోహించలని తెలిపారు.. ఈ సందర్భంగా గత సంవత్సరం ఉన్నత మార్కులు సాధించిన విద్యార్థులను ఎమ్మెల్యే సన్మానించారు.. ఈ కార్యక్రమంలో కళాశాల యాజమాన్యం, విధ్యార్థులు, ఉపాధ్యాయుల బృందం,బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్పీఎఫ్ సిబ్బందే కారణం

న్యూఢిల్లీ : ఫిబ్రవరి 15 రాత్రి 9:55 గంటల ప్రాంతంలో న్యూఢిల్లీ రైల్వే స్టేషన్‌లో మహా కుంభ్ కు రైలు ఎక్కేందుకు ప్రయాణికులలో తొక్కిసలాట జరిగింది. ఈ ప్రమాదంలో 18 మంది ప్రయాణికులు మృతి చెందగా, పలువురు గాయపడ్డారు. ప్రమాదం వివరాలను పరిశోధించడానికి, రైల్వే మంత్రిత్వ శాఖ ఇద్దరు సీనియర్ రైల్వే అధికారులతో కూడిన కమిటీని ఏర్పాటు చేసింది.ఇది మొత్తం ప్రమాదం వివరాలను పరిశీలిస్తుంది. ఈ ప్రమాదానికి సంబంధించి ఎక్కడ నిర్లక్ష్యం, ఎలాంటి పొరపాట్లు జరిగాయో పరిశీలిస్తున్నారు.ఈ నేపథ్యంలో ఈ తొక్కిసలాటపై నివేదిక ఇచ్చింది. ప్లాట్‌ఫామ్ మార్చడమే తొక్కిసలాటకు కారణం ఆర్‌పీఎఫ్ స్పష్టం చేసింది. 12వ నెంబర్ ప్లాట్‌ఫామ్ నుంచి శివగంగ ఎక్స్‌ప్రెస్ వెళ్లగానే.. అక్కడికి ప్రయాణికులు పోటెత్తారని తెలిపింది.12, 13, 14, 15,16 ప్లాట్‌ఫామ్‌లు రద్దీగా మారాయి. గంటకు 1500 టికెట్ల విక్రయాన్ని ఆపాలని కోరినట్లు ఆర్‌పీఎఫ్ తెలిపింది. స్పెయిల్ ట్రెయిన్ 12వ ప్లాట్‌ఫామ్‌కు వస్తుందని చెప్పారు..మళ్లీ 16వ నెంబర్‌కు వస్తుందంటూ ప్రకటన చేశారని తన నివేదికలో తెలిపింది. 2,3 నెంబర్ ఫుట్ ఓవర్ బ్రిడ్జిలపైకి వెళ్లడానికి..ప్రయాణికులు మెట్లు ఎక్కుతుండగా తొక్కిసలాట జరిగినట్లు పేర్కొంది.నివారం రాత్రి జరిగిన తొక్కిసలాటలో 18 మంది చనిపోయారు. తీవ్రగాయాల పాలైన 18 మంది ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఢిల్లీ రైల్వే స్టేషన్ తొక్కిసలాటపై పోలీసుల దర్యాప్తులో సంచలన విషయాలు వెలుగు లోకి వస్తున్నాయి. ప్రయాగ్‌రాజ్ నుంచి వస్తున్న భక్తుల సంఖ్యను అంచనా వేయడంలో రైల్వేశాఖ అధికారులు ఘోరంగా విఫలమైనట్టు విమర్శలు వస్తున్నాయి. రైళ్ల రాకపోకలపై తప్పుడు అనౌన్స్‌మెంట్ తొక్కిసలాటకు ప్రధాన కారణంగా భావిస్తున్నారు. చివరి నిముషంలో ప్లాట్‌ఫామ్ మార్చడంతో ప్రయాణికులు తీవ్ర గందరగోళానికి గురయ్యారు.అంతేకాకుండా ఒకే పేరుతో రెండు రైళ్లు ఉండడంతో ఎక్కడికి వెళ్లాలో తెలియక ప్రయాణికులు తీవ్ర గందరగోళానికి గురయ్యారు.

## ఏసీబీ వలలో పోలీసు సిఐ, ఇద్దరు కానిస్టేబుళ్లు

నారాయణ పేట : మక్తల్ పోలీసు స్టేషన్ లో లంచం తీసుకుంటూ సర్కిల్ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్ అవినీతి నిరోధక శాఖ అధికారులకు చిక్కిపోయాడు. నేపధ్యంలో మక్తల్ పోలీస్ స్టేషన్ లో ఏసీబీ సోదాలు జరిపింది. బాధితుడినుంచి రూ.20 వేలు లంచం తీసుకుంటుండగా సీఐ చంద్రశేఖర్ ను అవినీతి నిరోధక శాఖ అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. ఐతో పాటు కానిస్టేబుళ్లు శివరెడ్డి, నరసింహ కూడా ఉన్నట్లు సమాచారం

## తెలంగాణ ప్రభుత్వ హయాంలో నే పెద్దగట్టు అభివృద్ధి

**- మాజీమంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్**

**- పెద్ద గట్టు జాతరకు హాజరైన మాజీమంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్**

సూర్యాపేట : గుట్టపై లింగమంతుల స్వామిని మాజీ ఎమ్మెల్యేలు తలసాని శ్రీనివాస్ యాదవ్, దర్శించుకున్నారు. జాతరకు వచ్చిన మాజీమంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ కు యాదవ సంఘాల నాయకులు స్వాగతం పలికారు. తలసాని మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వం 14 కోట్ల రూపాయల వ్యయంతో భక్తులకు అనేక అభివృద్ధి పనులు చేపట్టింది. రాష్ట్రంలో సమ్మక్క సారక్క జాతర తర్వాత అతిపెద్ద రెండోది లింగమంతుల జాతర. 5 రోజుల పాటు జరిగే జాతరకు లక్షలాదిమంది భక్తులు హాజరవుతారు. జాతర నిర్వహణకు కాంగ్రెస్ ప్రభుత్వం 5 కోట్లు మంజూరు చేసినట్లు ప్రకటించింది. అభివృద్ధి పనులు జరిగిన ఆనవాలు లేవు. సరైన ఏర్పాట్లు లేక భక్తులు ఇబ్బందులు పడుతున్నారు. భక్తులు ఇబ్బందులకు గురికాకుండా చూడాలని అన్నారు.

## ఆస్పరి పోలీసుస్టేషన్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన ఎస్పీ

కరక్నూలు : కర్నూల్ జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ మంగళవారం అస్పరి పోలీసు స్టేషనప్ ను తనిఖీ చేసారు.నేరాలు జరగకుండా అప్రమత్తంగా విధులు నిర్వహించాలని పోలీసు అధికారులకు, పోలీసు సిబ్బందికి సూచించారు. సిబ్బంది పని తీరును గురించి అడిగి తెలుసుకున్నారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తగిన సూచనలు, సలహాలు చేశారు. పోలీసు స్టేషన్ పరిసరాలను పరిశీలించి పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. నేను సైబర్ స్మార్ట్ అనే అవగాహన కార్యక్రమంతో ప్రజలకు , విద్యార్దులకు అవగాహన కల్పించి సైబర్ నేరాల బారిన పడకుండా చేయాలని ఆదేశించారు. వివిధ కేసులలో పట్టు బడిన వాహనాలను డిస్పోజబుల్ చేయాలన్నారు. యు ఐ కేసులు తగ్గించాలన్నారు. రాత్రి గస్తీ బాగా పెంచాలన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ , ఒపెన్ డ్రింకింగ్ తనిఖీలు నిర్వహించాలన్నారు. పోలీసు స్టేషన్ ఆశ్రయించే బాధితుల పట్ల మర్యాదగా వ్యవహరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆస్పరి సిఐ డి. మస్తాన్ వలి , ఆస్పరి ఎస్సై నరసింహులు, పోలీసు సిబ్బంది ఉన్నారు.

## నగరంలో ఇసుకు మాఫియా గుట్టు రట్టు

హైదరాబాద్ : నగరంలో ఇసుక అక్రమ రవాణా మాఫియా గుట్టు నార్త్ జోన్ టాస్క్ ఫోర్స్ పోలీసులు రట్టు చేసారు. అక్రమ ఇసుక రవాణాపై కఠినంగా వ్యవహరించాలని సీఎం రేవంత్ ఆదేశాల నేపధ్యంలో టాస్క్ ఫోర్స్ అధికారులు అప్రమత్తమయ్యారు. నగరంలోని తాడ్బంద్ తో పాటు పలు చోట్ల ఇసుక అమకాల కేంద్రాలపై దాడులు చేసారు. ఇసుక డంపింగ్ ప్రాంతాల్లో ప్రత్యేక తనిఖీలు జరిపారు. వారికి ఉన్న అనుమతులను క్షుణ్ణంగా పరిశీలించారు. రూ 10వేలకు లభించే లారీ ఇసుక నిర్మాణ దారుడుకి రూ 50వేలకు అమ్ముతున్న వైనం బయటపడింది. సరైన వే బిల్లులు, పత్రాలు లేకుండా అమ్ముతున్న మాఫియా ను గుర్తించారు. ఎటువంటి అనుమతులు లేకుండా డంపింగ్ యార్డుల ఏర్పాటు చేస్తే , చట్టప్రకారం కఠినంగా వ్యవహరిస్తామని అధికారులు హెచ్చరించారు.

## జూబ్లీహిల్స్ శ్రీ వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో ఘనంగా కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

తిరుపతి : హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని శ్రీ వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో ఫిబ్రవరి 26 నుండి మార్చి 6వ తేదీ వరకు వార్షిక బ్రహ్మోత్సవాలు జరుగనున్న నేపథ్యంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం ఘనంగా జరిగింది. బ్రహ్మోత్సవాల ముందు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించడం ఆనవాయితీ.ఇందులో భాగంగా ఉదయం సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలిపి ఉదయం 7 నుండి 11 గంటల వరకు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం చేపట్టారు. ఇందులో ఆలయ ప్రాంగణం, గోడలు, పైకప్పు, పూజాసామగ్రి తదితర అన్ని వస్తువులను నీటితో శుద్ధి చేశారు. అనంతరం నామకోపు, శ్రీచూర్ణం, కస్తూరి పసుపు, పచ్చాకు, గడ్డ కర్పూరం, గంధం పొడి, కుంకుమ, కిచీలీగడ్డ తదితర సుగంధ ద్రవ్యాలు కలగలిపిన పవిత్ర జలాన్ని ఆలయం అంతటా ప్రోక్షణం చేశారు. అనంతరం భక్తులకు సర్వదర్శనం కల్పించారు.

## ఎల్బీనగర్ డీసీపీ ఫుల్ టైం ల్యాండ్ సెటిల్మెంట్లు..

### పార్ట్ టైం ఉద్యోగం చేస్తున్నాడు - మధు యాష్కీగౌడ్

హైదరాబాద్ : ఎల్బీ నగర్ డీసీపీ పై కాంగ్రెస్ నేత మధు యాష్కీ గౌడ్ మండిపడ్డారు. అయన ఫుల్ టైం ల్యాండ్ సెటిల్మెంట్లు.. పార్ట్ టైం ఉద్యోగం చేస్తున్నాడని అన్నారు. అధికారుల విషయంలో సీఎం రేవంత్ రెడ్డి చెప్పింది నిజమే.. ఓ భూ వివాదంలో తలదూర్చి.. సెటిల్మెంట్ చేస్తానంటూ ఒత్తిడి తెస్తున్నారు. భూ వివాదాల్లో జోక్యం చేసుకోవడానికి పోలీసులకు ఏం పని..? ఈ విషయాన్ని నేను సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లాను.. ఆ అధికారి మారితే మంచిది, లేకపోతే ఆయనపై ముఖ్యమంత్రి చర్యలు తీసుకుంటారని అన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి సహకరించండి

బేతంచెర్ల : అంగన్వాడి కార్యకర్తలు ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులతో సమనయంతో ప్రభుత్వ పాఠశాల బలోపేతానికి సహకరించాలని ఎంపీడీవో ఫజల్ రహిమాన్,నగర పంచాయతీ కమిషనర్ హరి ప్రసాద్,అన్నారు.మంగళవారం బేతంచర్ల పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అంగన్వాడీ కార్యకర్తలకు 7రోజుల జ్ఞానజ్యోతి శిక్షణ కార్యక్రమాన్ని ఎంఈవోలు సోమశేఖర్, అబ్రహం, లఆధ్వర్యములో నిర్వహించారు. డిఆర్పీలు నాగరాజు,సోమన్న,వెంకటేష్ నాయక్,రేణుక,లతోఅన్ని గ్రామాల అంగవాడి కార్యకర్తలకు ప్రాథమిక విద్యపై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు.

## ప్రధాన ఎన్నికల కమిషనర్ (సిఇసి) రాజీవ్ కుమార్ పదవీ విరమణ

న్యూఢిల్లీ : 2024 లోక్‌సభ ఎన్నికలను, కీలకమైన జమ్మూ కాశ్మీర్ అసెంబ్లీ ఎన్నికలను పర్యవేక్షించిన ప్రధాన ఎన్నికల కమిషనర్ (సిఇసి) రాజీవ్ కుమార్ మంగళవారం పదవీ విరమణ చేశారు. 25వ సిఇసిగా సుమారు మూడు సంవత్సరాలు సాగిన రాజీవ్ కుమార్ హయాం ఎక్కువ ఎన్నికల విజయాలను నమోదు చేసింది. అయితే, ఆయన పక్షపాతంతో వ్యవహరించారని ప్రతిపక్షాలు పదే పదే ఆరోపణలు చేశాయి. ఎన్నికల కమిషనర్‌గా 2020 సెప్టెంబర్ 1న ఇసిలో చేరిన రాజీవ్ కుమార్ 2022 మే 15న 25వ సిఇసిగా బాధ్యతలు స్వీకరించారు. ఆయన రెండు హోదాల్లో దాదాపు నాలుగున్నర సంవత్సరాల పాటు ఇసిలో సేవలు అందించారు.ఇసిగా తన హయాంలో ఆయన వ్యవస్థాత్మక, సాంకేతిక, సామర్థ్యం అభివృద్ధి, కమ్యూనికేషన్. అంతర్జాతీయ సహకారం, పరిపాలన యంత్రాంగం వంటి వివిధ అంశాల్లో సంస్కరణలు తీసుకువచ్చారు. రాజీవ్ కుమార్ 31 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో ఎన్నికలు, 2022లో రాష్ట్రపతి, ఉప రాష్ట్రపతి ఎన్నికలు, 2024లో లోక్‌సభ ఎన్నికలు, రాజ్యసభ ఎన్నికల నిర్వహణను పర్యవేక్షించడం ద్వారా ఒక 'సంపూర్ణ ఎన్నికల వలయాన్ని' పూర్తి చేశారు. అయితే, ఇవిఎంల సామర్థం వోటర్ల డేటా తారుమారు, అధికార బిజెపి పట్ల 'ఔదాశీన్యం' ప్రదర్శించడం సహా పలు అంశాలపై ప్రతిపక్షాలు, హక్కుల కార్యకర్తల నుంచి ఆయన తరచు విమర్శలు ఎదుర్కొన్నారు. కమిషన్ ఆరోపణలకు లిఖితపూర్వకంగా స్పందించి, తిరస్కరించగా, రాజీవ్ కుమార్ తనను, ఇసిని సమర్థించుకోవడానికి తరచు కవితలను ఎంచుకున్నారు.'రిటైర్‌మెంట్ అనంతరం పదవి చేపట్టడానికి అధికార బిజెపి పట్ల ఉదాశీనంగా వ్యవహరిస్తున్నారని' విమర్శలు వచ్చినప్పుడు రాజీవ్ కుమార్ తాను పదవీ విరమణ చేసిన తరువాత 'ఆత్మావలోకనానికి ఆరు నెలల పాటు 'హిమాలయాలకు' వెళతానని ప్రకటించారు.

# కాంగ్రెస్ ప్రచారం చేసుకోలేకపోతోందా?

హైదరాబాద్ : తెలంగాణలో దశాబ్దం తర్వాత అధికారంలోకి వచ్చిన హస్తం పార్టీ.. కేసీఆర్‌పాలనను మరపించేలా పాలన సాగించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈమేరకు గత ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలుపై దృష్టిపెట్టింది. ఇందులో భాగంగా మహిళలకు ఉచిత బస్సు, రైతు రుణమాఫీ, రైతు భరోసా, ఇందిరమ్మ భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, కొత్త రేషన్‌కార్డుల జారీ, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ.500 లకే గ్యాస్ సిలిండర్ అందిస్తోంది. అయితే ఇంకా చాలా హామీలు మిగిలే ఉన్నాయి. అమలు చేసినవాటికన్నా పెండింగ్‌లో ఉన్నవే ఎక్కువగా ఉన్నాయి. దీంతో హస్తం పార్టీకి ఆశించిన మైలేజీ రావడం లేదు. వాస్తవానికి రుణమాఫీ, కొత్త రేషన్‌కార్డుల జారీతో మంచి మైలేజీ వస్తుందని హస్తం నేతలు భావించారు. కానీ, ప్రచారంలో పార్టీ నేతలే వెనుకబడుతున్నారు. అంతర్గత కుమ్ములాటలు, అలకల కారణంగా చేసిన పని చెప్పుకోలేకపోతున్నామని హస్తం నేతలు భావిస్తున్నారు. కలిసి కట్టుగా ప్రభుత్వ చేసే పనులను ప్రజలకు చెప్పాలని పెద్దలు కోరుతున్నారు. టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్‌గౌడ్, సీఎం రేవంత్‌రెడ్డి కూడా ఇదే పనిచేస్తున్నారు. అయినా పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో నేతలు విఫలం అవుతున్నారు.మరోవైపు సోషల్ మీడియా వేదికగా కాంగ్రెస్‌పై విపక్షాలు బలంగా వ్యతిరేక ప్రచారం చేస్తున్నాయి. బీఆర్ఎస్, బీజేపీ అనేక వియాల్లో కాంగ్రెస్ పాలనను తప్పు పడుతున్నాయి. హామీలు అమలు చేయలేదని ఎత్తి చూపుతున్నాయి. సీఎంఢిల్లీ నెలనెలా ఢిల్లీకి వెళ్లడాన్ని హైలెట్ చేస్తున్నాయి. సోషల్ మీడియా ప్రభావంతో ప్రజలు కూడా కాంగ్రెస్ ప్రభుత్వం ఏమీ చేయలేదన్న భావనలోనే ఉంటున్నారు. ప్రతిపక్షాల సోషల్ ప్రచారాన్ని తిప్పి కొట్టడంలో హస్తం పార్టీ సోషల్ మీడియా విఫలమవుతోంది. మరోవైపు పథకాలను కూడా సోషల్ మీడియా వేదికగా పెద్దగా ప్రచారం చేసుకోవడం లేదు. మంచైనా, చెడైనా సోషల్ మీడియాలో ప్రచారం చేస్తే క్షేత్రస్థాయికి చేరుతుంది. దీనిని గుర్తించిన బీఆర్ఎస్ కాంగ్రెస్ వ్యతిరేక ప్రచారాన్ని విస్తృతం చేస్తోంది. బలంగా గ్రౌండ్ లెవల్‌కు తీసుకెళ్తోంది.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలో కొన్ని మంచి పనులు చేసింది. మహిళలకు ఫ్రీ బస్సు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ.500లకే గ్యాస్ సిలిండర్, రైతు రుణమాఫీ. ఇందులో ఫ్రీ బస్సు, రైతు రుణమాఫీ గేమ్ చేంజర్ పథకాలు. కానీ, వీటిని హస్తం నేతలు ప్రచారం చేసుకోవడంలో విఫలమయ్యారు. దీనికి ప్రధాన కారణం నాయకత్వ లోపం, వ్యూహాత్మక తప్పిదం. ఉచిత ప్రయాణంతో నెలకు సుమారు రూ.3 కోట్ల రూపాయలు మహిళలకు మిగులుతున్నాయి. దీనిని ప్రచారం చేసుకోవడం లేదు. క్షేత్రస్థాయికి తీసుకెళ్లడం లేదు. ఇక రుణమాఫీతో రైతులకు లక్షల మంది రైతులకు కోట్ల రూపాయల లబ్ధి కలిగింది. కానీ దీనిని కూడా సరిగా ప్రచారం చేసుకోలేకపోయింది. రూ.500 సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ కారణంగా కూడా పేద, మధ్య తరగతి ప్రజలకు భారీగా లబ్ధి కలుగుతోంది. దీనిని లెక్కలతో సహా వివరించడంలో పాలకులు విఫలమవుతున్నారు. ఈ కారణంగా కాంగ్రెస్ పార్టీ వెనుకబడిపోయింది. ఇదిలా ఉంటే టీపీసీసీ రాష్ట్రంలో క్యాడర్‌ను యాక్టివ్ చేయడంలో విఫలమవుతోంది. బీఆర్ఎస్ ఏ కార్యక్రమం చేసిన క్షేత్రస్థాయిలో సంబురాలు నిర్వహించేది. ఇప్పటికీ ప్రతిపక్షంగా కూడా అదే చేస్తోంది. కానీ, కాంగ్రెస్ పార్టీ ఈ మేరకు కార్యక్రమాలు నిర్వహించడం లేదు. ఎమ్మెల్యేలు, టీపీసీసీ కూడా ఈమేరకు యాక్టివ్ చేయడం లేదు. పార్టీ పదవులు, నామినేటెడ్ పదవుల భర్తీలో జాప్యం కూడా క్యాడర్‌లో నిస్తేజానికి కారణం. మరోవైపు పంచాయతీ ఎన్నికలు నిర్వహించకపోవడం కారణంగా కూడా కేడర్ యాక్టివ్‌గా లేదని తెలుస్తోంది. ఇప్పటికైనా టీపీసీసీ చీఫ్, సీఎం మైలేజీ రావడంలో ఎక్కడ లోపం జరుగుతుందో గుర్తిస్తారా లేదా అన్నది తదుపరి చర్యలతోనే తెలుస్తుంది.

# శివరాత్రి మర్నాడే ఎమ్మెల్సీ ఎన్నిక

కరీంనగర్ : ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ డేట్ కూడా శివయ్య ఆజ్ఞతోనే ఫిక్స్ అయినట్టుగా ఉంది. పోటీలో ఉన్న అభ్యర్థులు అటు ఓటరును ప్రాపకం చేసుకోవడంతో పాటు ఇటు శివయ్య అనుగ్రహం కోసం ప్రయత్నించక తప్పనిసరి పరిస్థితి ఏర్పడింది. ఈ నెల 26న శివరాత్రి పర్వదినం పురస్కరించుకుని పెద్ద సంఖ్యలో భక్తులు శివాలయాలను సందర్శించుకునే అవకాశం ఉంటుంది. నది తీరాల్లో అయితే పుణ్య స్నానాలు చేసి ఆలయాల్లో శివనామస్మరణ చేస్తుంటారు. అంతేకాకుండా అదే రోజు రాత్రి జాగాహరణ చేస్తుంటారు. చాలా మంది కూడా పుణ్య క్షేత్రాలకు వెళ్లి శివయ్య సన్నిధిలోనే నిద్రాహారాల జోలికి వెళ్లకుండా రోజంతా గడుపుతారు. అయితే.. మరునాడే 27న పట్టభద్రుల ఎమ్మెల్సీతో పాటు టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ఉండడంతో శివరాత్రి రోజున ఉపవాసం, జాగాహరణ చేసిన వారు పోలింగ్ కేంద్రాల వరకు వచ్చి ఓట్లేసే అవకాశం ఉంటుందా లేదా అన్న భయం అభ్యర్థులకు పట్టుకుంది.రోజున నిలాహారం, జాగాహారం చేసినందున మరునాడు రెస్ట్ తీసుకునేందుకే చాలా మంది మొగ్గు చూపుతుంటారు. వీరిలో తమ ఓటర్లు కూడా ఉండే అవకాశం ఉంటుందన్న ఆందోళన అభ్యర్థులను వెంటాడుతున్నట్టుగా ఉంది. అయితే శివరాత్రి ఎఫెక్ట్ పోలింగ్ శాతంపై పడకుండా ఉండేందుకు ఇప్పటి నుండే అభ్యర్థులు జాగ్రత్తలు తీసుకునే పనిలో నిమగ్నం అయ్యారు.హుస్నాబాద్ పట్టణంలో జరిగిన సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. శివరాత్రి తెల్లవారే పోలింగ్ జరుగుతున్నందున ఓటర్లు ఖచ్చితంగా పోలింగ్ కేంద్రాలకు చేరుకుని ఓటు వేయాలని సూచించారు.. మధ్యాహ్నం 3 గంటల వరకే పోలింగ్ ప్రక్రియ కొనసాగుతుందన్న విషయం గుర్తు పెట్టుకోవాలన్నారు.

శివరాత్రి రోజున జాగాహరణ చేసిన వారంతా మరునాడు రెస్ట్ తీసుకుని సాయంత్రం కల్లా ఓటు వేయవచ్చన్న ధీమాతో ఉన్నట్టయితే సమయం ముగిసిపోతుందన్న విషయాన్ని గుర్తు పెట్టుకోవాలని మంత్రి సూచించారు. అభ్యర్థులను తమకు మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని అభ్యర్థించడమే కాకుండా పోలింగ్ కేంద్రాలకు ఖచ్చితంగా చేరుకునే విధంగా ఓటర్లను కోరాల్సిన పరిస్థితి ఎదురయింది.ఎఫెక్ట్ కారణంగా ఓటర్లు పోలింగ్ లో పాల్గొనేందుకు ఆసక్తి చూపనట్టయితే తమ తలరాతలు మారే ప్రమాదం ఉంటుందని అభ్యర్థులు ముందుగానే వారిని అప్రమత్తం చేయాల్సిన పరిస్థితి కూడా తయారైంది. ఏది ఏమైనా ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థుల్లో గెలుపోటములు ఎలా ఉంటాయోనన్న ఆలోచనతో పాటు పోలింగ్ ఎంత మేర అవుతుందోనన్న ఆందోళన కూడా మొదలైనట్టుగా ఉంది.పోలింగ్ తగ్గే అవకాశం ఉండటంతో అభ్యర్థులు ఆందోళన చెందుతున్నారు. అయితే.. నోటిఫికేషన్ జారీ చేసే సమయంలో రాజకీయ పార్టీలు.. ఈ విషయాన్నీ ఎన్నికల సంఘం దృష్టికి తీసుకెళ్లలేదు.

# కవితక్క... కేరాఫ్ సిద్ధిపేట..



మెదక్: ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో ఆరోపణలు ఎదుర్కొన్న కవిత జైలు నుండి బెయిల్ పై బయటకు వచ్చారు. కొద్దిరోజులు పార్టీ స్థితిగతులు అంచనా వేసిన కవిత, ఆ తర్వాత స్పీడ్ పెంచారు. కవితకు బీఆర్ఎస్ పార్టీ క్యాడర్ లో స్పెషల్ క్రేజ్ ఉంది. పార్టీ క్యాడర్ కూడా ఆమెకిచ్చే గౌరవంలో ఏమాత్రం తక్కువ చేయరు. ఉన్నది ఉన్నట్లు కుండబద్దలు కొట్టడంలో ఎవరైనా కవిత తర్వాతే అంటారు పార్టీ క్యాడర్. అయితే ఇటీవల జరుగుతున్న కొన్ని ఘటనలను బట్టి కవిత.. కాస్త బీఆర్ఎస్ అధినాయకత్వానికి భిన్నంగా నడుచుకుంటున్నారని ప్రచారం సాగుతోంది. పలు విషయాలతో విభేదిస్తూ.. తన పని తాను కవిత చేసుకుపోతున్నారట.ఇటీవల శాసనమండలిలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు వాకౌట్ చేసినప్పటికీ కవిత మాత్రం సభలో ఉండిపోయారు. అంతేకాదు తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన కులగణన సర్వేలో కేసీఆర్, కేటీఆర్ పాల్గొనలేదు. కవిత మాత్రం సర్వేలో పాల్గొని తన వివరాలు అందజేశారు. దీనితో మంత్రులు కూడా కవిత సర్వేలో పాల్గొంది.. మీకేమైంది అంటూ కేటీఆర్, కేసీఆర్ లక్ష్యంగా విమర్శలు గుప్పించారు. ఇలా కొన్ని అంశాలలో కవిత తనకంటూ ప్రత్యేకత చాటుకుంటూ.. తనకు ఉన్న ఇమేజ్ ను పెంచుకుంటూ పోతున్నారని టాక్.కాగా ఇటీవల సిద్దిపేటపై కవిత ఫోకస్ పెట్టారని బీఆర్ఎస్ క్యాడర్ భావిస్తోంది. సిద్దిపేట నుండి మాజీ మంత్రి హరీష్ రావు ఎమ్మెల్యేగా కొనసాగుతున్నారు. హరీష్ స్వయాన వరుసకు కవితకు బావ అవుతారు. కేసీఆర్ కుటుంబానికి సమీప బంధువైన హరీష్ రావుకు, కేటీఆర్, కవితలకు మనస్పర్థలు ఉన్నాయని పలుమార్లు వదంతులు వ్యాపించాయి. ఇలాంటి తరుణంలో కవిత ఇటీవల స్పీడ్ పెంచి ఎక్కువగా సిద్దిపేట నియోజకవర్గంలో పర్యటిస్తున్నారు. పార్టీలో తనకంటూ బ్రాండ్ ఇమేజ్ ఉన్న కవిత కన్ను సిద్దిపేటపై పడిందని, రానున్న ఎన్నికల్లో కవిత పోటీ ఇక్కడి నుండే అంటూ ప్రచారం సాగుతోంది.అలాగే జగిత్యాల నుండి పోటీ చేస్తారని కూడా మరో ప్రచారం సాగుతోంది. కానీ హరీష్ రావుకు చెక్ పెట్టాలన్న ఉద్దేశంతోనే సిద్దిపేటలో కవిత తరచూ పర్యటిస్తున్నారని, రానున్న ఎన్నికలకు ఇప్పటినుండే రూట్ వేస్తున్నట్లు కొందరి అభిప్రాయం. అదే నిజమైతే హరీష్ రావు నెక్స్ట్ పోటీ ఎక్కడి నుండి సాగుతుందనే కోణంలో కూడా చర్చలు సాగుతున్నాయి. మొత్తం మీద మీడియా ముందు మేమంతా ఒకటే అనే నినాదం అంటూ వీరు ప్రచారం సాగిస్తున్నప్పటికీ, విభేదాలు ఉన్నాయ్.. అందుకే సిద్దిపేటపై కవిత ఫోకస్ అంటూ రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. మరి ఈ ప్రచారంలో ఎంత మేరకు వాస్తవం ఉందో కానీ, మొత్తం మీద కవిత దెబ్బకు హరీష్ రావు అనుచరులు ఏ క్యాహై అనేస్తున్నారట.

# ఫ్లై ఓవర్లు కింద గేమింగ్ జోన్స్

హైదరాబాద్ : హైదరాబాద్ నగరంలో ట్రాఫిక్ రద్దీని తగ్గించేందుకు కొత్తగా ఫ్లైఓవర్లు నిర్మించిన సంగతి తెలిసిందే. చాలా ప్రాంతాల్లో కొత్తగా ఫ్లైఓవర్లు నిర్మించారు. కొన్ని ఏరియాల్లో అయితే కి.మీ పొడవునా వీటిని ఏర్పాటు చేశారు. అయితే ఈ ఫ్లైఓవర్ల కింద చాలా విశాలమైన స్థలాలు ఉన్నాయి. ప్రస్తుతం అవి నిరూపయోగంగా ఉండగా.. మల్టీ పర్పస్‌గా వాటిని వినియోగంలోకి తీసుకురావాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. సీఎం ఆదేశాల మేరకు ఎక్కువ వెడల్పు ఉన్న పైవంతెనలను జీహెచ్ఎంసీ అధికారులు గుర్తిస్తున్నారు. ఇప్పటికే షేక్‌పేట ఫ్లైఓవర్‌ను క్రీడా మైదానంలా మార్చేందుకు ప్రణాళిక సిద్ధం చేశారు. త్వరలోనే పనులు ప్రారంభం కానున్నాయి.ప్రస్తుతం చాలా కాలనీలకు పార్కులు, ఆట స్థలాల కొరత ఉండగా.. దాన్ని కొంత వరకైనా భర్తీ చేసేందుకు.. ఫ్లైఓవర్ల కింద ఉండే స్థలాన్ని ఉపయోగించుకోవాలని జీహెచ్ఎంసీ అధికారులకు ఇటీవల సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. సీఎం సూచనల మేరకు జీహెచ్ఎంసీ అధికారులు నగరంలోని ఫ్లైఓవర్లపై అధ్యయనం చేస్తున్నారు. ఎక్కడైతే మల్టీపర్పస్‌గా వినియోగించుకోవటానికి వీలుటుందో వాటిపై అధ్యయనం చేస్తున్నారు. షేక్‌పేట పైవంతెన మె?త్తం పొడవు 2.5కి.మీ కాగా, 24మీటర్ల వెడల్పుతో దీన్ని నిర్మించారు. 24 మీటర్ల వెడల్పుతో ఫ్లైఓవర్ కింద ఉన్న స్థలాన్ని సద్వినియోగం చేసుకోవచ్చని క్షేత్రస్థాయి పరిశీలనలో గుర్తించారు. సీఎం ఆదేశాల మేరకు అక్కడ పార్కు, గేమింగ్ జోన్ ఏర్పాటు చేసేందుకు కసరత్తు చేస్తున్నారు. ఇక ఆరాంఘర్–జూపార్కు కొత్త ఫ్లైఓవర్, జేఎన్‌టీయూ నుంచి మలేషియన్ టౌన్‌షిప్ ఫ్లైఓవర్, కొత్తగూడ కూడలి ఫ్లైఓవర్, లాలాపేట, నాగోల్, కామినేని కూడళ్ల ఫ్లైఓవర్లు కూడా చాలా ఎక్కువ వెడల్పుతో నిర్మించారు. వాటి కింద క్రీడా వసతులు కల్పించేందుకు జీహెచ్ఎంసీ అధికారులు పరిశీలిస్తున్నారు. ఒకటో పిల్లరు నుంచి రెండో పిల్లరు మధ్య పచ్చదనానికి పాధాన్యం ఇస్తూ మొక్కలు, వాటి చుట్టూ కుర్చీలు, నడక మార్గం ఏర్పాటు చేస్తారు. రెండు, మూడో పిల్లర్ల మధ్య కార్లు, బైకులకు పార్కింగ్ వసతి కల్పిస్తారు. మూడు, నాలుగో పిల్లర్ల మధ్య యోగా సెంటర్, పిల్లల పార్కు, ఓపెన్ జిమ్ వంటివి ఏర్పాటు చేయనున్నారు. నాలుగు, ఐదో పిల్లర్ల మధ్య స్కేటింగ్ రింగ్, ఐదు, ఆరో పిల్లర్ల మధ్య బ్యాడ్మింటన్ కోర్టు, సీటింగ్ ఏరియా ఏర్పాటు చేస్తారు. ఆరు, ఏడో పిల్లర్ల మధ్య బాక్స్ క్రికెట్. ఏడు, ఎనిమిదో పిల్లర్ల మధ్య మొక్కలు, కుర్చీలు. ఏర్పాటు చేస్తారు.

## బంగ్లాదేశే నా మాతృభూమి..మాతృభూమి తిరిగి వస్తా..

### కార్యకర్తల మరణానికి ప్రతీకారం తీర్చుకుంటా.. షేక్ హసీనా

ఢాకా : 'నా మాతృభూమికి తిరిగి వస్తానుడ కార్యకర్తల మరణానికి ప్రతీకారం తీర్చుకుంటాను' అని బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనా ప్రతిజ్ఞ చేశారు. దేవుడు తనను ప్రాణాలతో ఉంచింది అందుకేనని ఆమె తెలిపారు. బంగ్లాదేశ్ ప్రజలను ప్రస్తుతం ఉగ్రవాద ప్రభుత్వం పాలిస్తోందని, మహ్మద్ యూనస్ ఒక ఉగ్రవాది అని హసీనా సంచలన వ్యాఖ్యలు చేశారు. బంగ్లాదేశ్‌లో అవామీ లీగ్ పార్టీ కార్యకర్తల ఏర్పాటు చేసిన ఒక బహిరంగ కార్యక్రమంలో హసీనా జూమ్ కాల్ ద్వారా హాజరయ్యారు. హసీనా ఈ సందర్భంగా తన పార్టీ కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ, తాను త్వరలోనే తిరిగి వస్తానని చెప్పారు. పార్టీ కార్యకర్తలు, నాయకులు అంత వరకు ఓపిక పట్టాలని ఆమె కోరారు.నిరుడు జూలై, ఆగస్టు నెలల్లో విద్యార్థులు చేసిన ఆందోళనల్లో పలువురు పోలీసులు, అవామీ లీగ్ కార్యకర్తలు, విద్యావంతులు, కళాకారులు హత్యకు గురయ్యారని హసీనా గుర్తు చేశారు.అయినప్పటికీ ఆ హత్యలకు కారకులపై యూనస్ చర్య తీసుకోలేదని ఆమె ఆరోపించారు. విచారణ కమిటీలను రద్దు చేసి యూనస్ ప్రభుత్వం దేశాన్ని నాశనం చేస్తోందని ఆమె మండిపడ్డారు. ప్రభుత్వ కార్యాలయాలపైన, అధికారులపైన దాడులు చేయడం యూనస్ అసమర్థతకు నిదర్శనమని హసీనా విమర్శించారు. మధ్యంతర ప్రభుత్వం ఏర్పడి నెలలు గడుస్తున్నా అల్లర్లు ఆగలేదని ఆమె విమర్శించారు. దేశంలో శాంతి భద్రతలు నానాటికీ క్షీణిస్తున్నాయని, ఆర్థిక వ్యవస్థ సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నదని ఆమె ఆరోపించారు. ఈ ఉగ్రవాద ప్రభుత్వాన్ని తరిమి కొట్టాలని హసీనా ప్రజలకు పిలుపు ఇచ్చారు. ఆందోళనల్లో మరణించిన పలువురు పోలీసుల కుటుంబాలతో హసీనా ఈ సందర్భంగా మాట్లాడారు.

## న్యాయస్థానం ఆదేశాలను తక్షణమే అమలు చేయాలి

హైదరాబాద్ : న్యాయస్థానం ఇచ్చిన ఆదేశాలను అమలు చేసి తమకు న్యాయం చేయాలని గురుకుల అభ్యర్థులు ప్రజాభవన్ వద్ద బైఠాయించారు. భారీగా తరలివచ్చిన అభ్యర్థులు నేరుగా ప్రజాభవానికి చేరుకొని మెట్లపై కూర్చొని తమ నిరసనను తెలియజేస్తున్నారు. రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం ఆదేశాలు ఇచ్చినప్పటికీ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం ఏమిటని ప్రశ్నించారు. ప్రజాపాలన అందిస్తామన్న కాంగ్రెస్ హామీని నమ్మి అన్ని వర్గాల ప్రజలు అధికారంలోకి తీసుకొస్తే ఇలా వ్యవహరించడం ఏమిటని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం న్యాయస్థానం ఆదేశాలను అమలు చేసి గురుకుల అభ్యర్థులకు న్యాయం చేయాలని కోరారు.

## కీసర ఆలయంలో మహాశివ రాత్రి బ్రహ్మోత్సవాలు

మేడ్చల్ : కీసర గుట్ట శ్రీ భవాని రామలింగేశ్వర స్వామి దేవస్థానం మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా కీసరగుట్ట లో జిల్లా అడిషనల్ కలెక్టర్ ఆధ్వర్యంలో అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ 26 నుండి మార్చ 1 వ తేదీ వరకు జరగనున్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు అధికారులు అందరూ కలిసి సమన్వయంతో బ్రహ్మోత్సవాలు విజయవంతం చేయాలని అన్నారు. బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కావలసిన ఏర్పాట్లు అధికారులు చేయాలని సూచించారు. ఎండలు ఉండడం వలన భక్తుల కోసం చల్వ పందిర్లు , మంచినీరు మజ్జిగ ఏర్పాటు చేయాలని అన్నారు. లైన్ లో వచ్చే సామాన్య ప్రజలకు సులువుగా దర్శనమయ్యే విధంగా కావలసిన బార్కేట్లు ఏర్పాటు చేయాలని అన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ఆలయం చుట్టూ సీసీ కెమెరాలు, పోలీస్ బందోబస్తు తో బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్, ఈవో, అధికారులు పాల్గొన్నారు.

## వీరరాఘవ రెడ్డికి పోలీసు కస్టడి

రంగారెడ్డి: రంగరాజన్ పై దాడి చేసిన రామరాజ్యం వీర రాఘవరెడ్డినిపోలీస్ కస్టడీకి అప్పగించారు. మూడు రోజులపాటు కస్టడీకి కోర్టు అనుమతి ఇచ్చింది. మంగళవారం నుంచి మూడు రోజులపాటు వీర రాఘవరెడ్డిని పోలీసులు విచారించ నున్నారు. మొయినబాద్ పోలీస్ స్టేషన్లలో విచారణ చేయనున్నారు. సీన్ రికన్స్ట్రక్షన్ కోసం వీర రాఘవ రెడ్డిని చిలుకూరు కి తీసుకెళ్లనునట్లు సమాచారం.. రంగరాజన్ పై దాడి కేసులో నిందితుడు వీర రాఘవ రెడ్డిని మొయినాబాద్ పోలీస్ స్టేషన్ కి తీసుకువచ్చారు.

## ఉద్యోగాల పేరుతో మోసం

హైదరాబాద్ : హైదరాబాద్ లో ఉద్యోగాల పేరిట మోసం చేసిన ఘటన బయటపడింది. నియో సాఫ్ట్వేర్ కంపెనీ పేరుతో చింతల్ కు చెందిన కాళ్ల భార్గవ్ 35 లక్షల వరకు మోసం చేసాడు. బాధితుడు లాలాగూడ పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేసాడు. దర్యాప్తు ప్రారంభించిన లాలాగూడ పోలీసులు భార్గవ్ను సోమవారం అరెస్టు చేసి రిమాండ్కు తరలించారు. కాళ్ల భార్గవ్ గతంలో జీడిమెట్ల మాదాపూర్ కల్వకుర్తి పోలీస్ స్టేషన్లలో కేసులో నమోదయ్యాయని పోలీసులు తెలిపారు..

## కుల గణనకు సహకరించండి

హైదరాబాద్ : రాష్ట్ర జనాభా కులగణనాల్లో బీసీల శాతం తక్కువగా ఉందని ప్రతిపక్షాలు విమర్శించడంతో తిరిగి సీఎం రేవంత్ రెడ్డి 10 రోజులపాటు కులగణనను చేపట్టనున్నట్లు మాజీ పార్లమెంట్ సభ్యులు వి హనుమంత్ రావు అన్నారు. అంబర్పేట్ కాచిగూడ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ దేశంలోనే మొట్ట మొదటి సారిగా తెలంగాణ రాష్ట్రంలోని కులగణనను చేపట్టడం గర్వించదగ్గ విషయమన్నారు. మొన్న జరిగిన కులగనలలో కొంతమంది కుటుంబ సభ్యులు లేకపోవడంతో సమాచారం పూర్తిగా రానందున తిరిగి మళ్ళి ప్రారంభించడం జరుగుతుందని అన్నారు. బీసీల శాతం ఎక్కువగా ఉంటే రిజర్వేషన్ల శాతం ఎక్కువగా ఉండి బడ్జెట్ కూడా పెరుగుతుందని స్పష్టం చేశారు. రాహుల్ గాంధీ ఆశయాల మేరకే సీఎం అధికారులకు కుల గణనపై ఆదేశించారని అన్నారు.



## అంతర్గత మార్కుల పరిశీలన

**వేద న్యూస్, మిర్యాలగూడ ప్రతినిధి :**

త్రిపురారం మండలంలోని చెన్నైపాలెం ఉన్నత పాఠశాలలో బుధవారం పదవ తరగతి చదువుతున్న విద్యార్థుల అంతర్గత మార్కులను జిల్లా స్థాయి మార్కుల పరిశీలన బృందం తనిఖీ చేసింది.బృందంలో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు వీరయ్య,ఉపాధ్యాయ బృందం సభ్యులు నాగయ్య, అంజయ్య,విజయభాస్కర్ రెడ్డిలు పాల్గొని విద్యార్థులకు వేయబడిన మార్కులు,విద్యార్థులు పరీక్షలు రాసిన తీరు, ఫెయిర్ నోటు పుస్తకాలు పరిశీలించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సత్యనారాయణ, సైదయ్య, లక్ష్మి, మాలోత్ దశరథ్ నాయక్, శ్రీనివాస్, విజయలక్ష్మి, ఝాన్సి, నరేందర్, లలిత తదితరులు ఉన్నారు.



## అంగన్ వాడీ పిల్లలకు యూనిఫాం పంపణీ

**వేద న్యూస్, ఎల్కతుర్తి :**

ఎల్కతుర్తి మండల పరిధిలోని చింతలపల్లి గ్రామ అంగన్ వాడీ కేంద్రంలో 3 నుంచి 5 సంవత్సరాల పిల్లలకు యూనిఫామ్ లను గురువారం అందజేశారు. ఐసిడి ఎస్ ప్రాజెక్టు భీమదేవరపల్లి లో భాగంగా పిల్లలకు నూతన యూనిఫామ్ లను పంపిణీ చేసినట్టు అంగన్ వాడీ టీచర్ సుకినే మాలతి తెలిపారు. కార్యక్రమంలో అంగన్ వాడీ టీచర్ తో పాటు పిల్లలు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## లంబాడీల ఐక్య వేదిక(లైవ్) ఇంచార్జిగా రాము నాయక్



**వేద న్యూస్, మిర్యాలగూడ ప్రతినిధి :**

మిర్యాలగూడ నియోజకవర్గ పరిధిలోని దామరచర్ల మండలం కొండ్రపోల్ గ్రామానికి చెందిన సామాజిక వేత్త, తాజా మాజీ వార్డు సభ్యులు ధరావత్ రాము నాయక్ లంబాడీల ఐక్యవేదిక లైవ్ మిర్యాలగూడ నియోజకవర్గ ఇంచార్జిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ధరావత్ రాము నాయక్ మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. లంబాడీల సమస్యలపై పోరాటం చేస్తామని, అన్ని విధాలుగా వారికి అండగా ఉంటామని గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.



## సంతాజీకి ఘన సన్మానం

**వేద న్యూస్, ఎల్కతుర్తి:**

ఆరెకుల సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శిగా ఇటీవల ఎన్నికైన నాయకుడు సుకినె సంతాజీని తెలంగాణ రైతు రక్షణ సమితి(టీ ఆర్ ఆర్ ఎస్) హనుమకొండ జిల్లా అధ్యక్షుడు హింగె భాస్కర్ ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సన్మానించారు. గత ప్రభుత్వంలో ఆరె కులస్తుల కోసం హైదరాబాద్ లో కేటాయించిన భూమి రక్షణకు సంతాజీ శక్తి వచన లేకుండా కృషి చేశారని పేర్కొన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ వద్దకు సమస్యను తీసుకెళ్లి రూ.కోట్ల విలువైన భూమిని కాపాడిన కార్య దక్షుడు సంతాజి అని కొనియాడారు. సంతాజి భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆరే సంక్షేమ సంఘం నాయకులు ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఆరె సంక్షేమ సంఘం నాయకులు సుకినె సుధాకర్ రావు, అంబిరు శ్రీనివాస్, రవీందర్ హింగే, ఎనకమూరి బిక్షపతి, బూర్గుల రామారావు, కరట్ల పల్లి నగేష్, కదం రాజు, బిజెపి ఎల్కతుర్తి మండలాధక్షుడు మంతుర్తీ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమకారుల హామీలు నెరవేర్చాలి

**వేద న్యూస్, శాయంపేట:**



శాయంపేట మండల కేంద్రంలో తెలంగాణ ఉద్యమకారులు కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి టియుఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చీమ శ్రీనివాస్ ఆదేశాల మేరకు ఉమ్మడి వరంగల్ జిల్లా కో కన్వీనర్ పొడిచెట్టి గణేష్ ఆధ్వర్యంలో శాయంపేట మండలం టి యు ఎఫ్ మండల అధ్యక్షుడు ఇమ్మడి శెట్టి రవీందర్ సమక్షంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు ,ఉద్యమకారుడికి 250 గజాల ఇంటి స్థలం, ఇల్లు, ప్రతినెల 25 వేల రూపాయల గౌరవ వేతనం, ఉద్యమకారులకు సంక్షేమ బోర్డు అమలు చేయాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి పోస్ట్ కార్డుల ద్వారా లెటర్ రాసి ఉద్యమకారులందరు పోస్ట్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టియుఎఫ్ మండల గౌరవ అధ్యక్షులు బలిజ నరసింహారాములు, ప్రధాన కార్యదర్శి చల్లా శ్రీనివాసరెడ్డి ,టియుఎఫ్ హనుమకొండ జిల్లా ఉపధ్యక్షులు పల్లె బోయిన సారయ్య, గిద్ద మారి సురేష్, కొమ్ముల శివ, ఎండి రఫీ, ఎండి మహమ్మద్,రాజు, నరహరిశెట్టి రామకృష్ణ, గజ్జి శంకర్ ,మండల కోశాధికారి కానుగుల నాగరాజు, చిట్టె రమేష్ ,బాసాని సాంబమూర్తి ,డేవిడ్ రాజ్ ,నమిత బాజీ అశోక్, అడప ప్రభాకర్ చిందం ప్రభాకర్ ,రంగు మహేందర్, తుమ్మ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.





# పేదల పెన్నిధి పొంగులేటి

- కేబినెట్ మంత్రిగా ఎదిగిన సాధారణ రైతు బిడ్డ శ్రీనివాస్‌రెడ్డి
- 'ప్రజల వద్దకే శ్రీనన్న' కార్యక్రమంతో జనానికి అందుబాటులో..
- ఎలాంటి రాజకీయ నేపథ్యం లేకున్నా స్వయం కృషితో నిలబడిన నేత
- మినిస్టర్ హెూదాలో ఉన్నా నార్మల్‌గానే ప్రజలతో ఇంటరాక్టయ్యే లీడర్





**వేద న్యూస్ , వరంగల్ జిల్లా :**

ఎలాంటి రాజకీయ నేపథ్యం లేకుండా రాజకీయాల్లో రాణించడం ప్రస్తుత పరిస్థితుల్లో కష్టతరమే. అయితే, నిజాయితీగా స్వయం కృషితో ముందుకెళితే తప్పకుండా విజయం సాధించి పాలిటిక్స్‌లో రాణించొచ్చని నిరూపించారు మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి. స్వయం కృషితో ఎలాంటి పొలిటికల్ బ్యాక్‌గ్రౌండ్ లేకుండా రాజకీయాల్లోకి వచ్చిన సాధారణ రైతు బిడ్డ ప్రస్తుతం కేబినెట్ మంత్రిగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో సేవలందిస్తుండటం విశేషం. ఖమ్మం జిల్లా కల్లూరు మండలం నారాయణపురం గ్రామానికి చెందిన రాఘవరెడ్డి, స్వరాజ్యం దంపతులకు 1959, నవంబరు 4న శ్రీనివాస్‌రెడ్డి జన్మించారు. 1984లో కల్లూరు ప్రభుత్వ జూనియర్ కాలేజీలో ఇంటర్, ఓయూ దూరవిద్యలో బీఏ డిగ్రీని పొంగులేటి పూర్తి చేశారు. సాధారణ వ్యవసాయ కుటుంబం నుంచి వచ్చిన శ్రీనివాస్‌రెడ్డి కాంట్రాక్టర్‌గా ప్రయాణం ప్రారంభించి పాలిటిక్స్‌లోకి ఎంట్రీ ఇచ్చారు. పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి జీవిత భాగస్వామి మాధురి కాగా, దంపతులకు ఇద్దరు సంతానం ఒక కూతురు, ఒక కుమారుడు ఉన్నారు.

### నేరుగా కేసీఆర్‌ను ఢీకొని..

### బరి గీసి కొట్లాడి గెలిచిన పొంగులేటి

కాంగ్రెస్ పార్టీలో కార్యకర్తగా కొనసాగుతూ, వివిధ హెూదాల్లో పనిచేసిన పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి.. 2013లో వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నాయకత్వంలోని వైసీపీలో చేరారు. కొంతకాలం తెలంగాణ వైసీపీ అధ్యక్షుడిగా ఉన్నారు. 2014లో జరిగిన 16వ లోక్‌సభ ఎన్నికలలో ఆ పార్టీ తరఫున ఖమ్మం లోక్‌సభ సెగ్మెంట్ నుంచి పోటీచేసి, టీడీపీ అభ్యర్థి నామా నాగేశ్వరరావుపై గెలిచారు. అనంతరం ఆనాటి టీఆర్ఎస్‌లో చేరిన శ్రీనివాస్‌రెడ్డి.. కేసీఆర్‌కు విధేయుడిగా ఉంటూ.. పార్టీ బలోపేతానికి కృషి చేశారు. కానీ అనంతర కాలంలో పార్టీ వ్యతిరేక కార్యకలాపాలు చేస్తున్నారనే ఆరోపణలతో గులాబీ పార్టీ నుంచి సస్పెండ్ చేశారు. దాంతో కాంగ్రెస్‌లో చేరిన శ్రీనివాస్‌రెడ్డి.. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో ఖమ్మంలో 10 సీట్లు 'హస్త'గతం చేసుకుంటామని సవాలు విసిరి.. బరి గీసి కొట్లాడి అన్న మాట నిలబెట్టుకున్నారు. పాలేరు అసెంబ్లీ సెగ్మెంట్ నుంచి 56 వేల పై చిలుకు మెజారిటీతో గెలిచిన శ్రీనివాస్‌రెడ్డి.. రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వంలో రాష్ట్ర సమాచార, రెవెన్యూ, గృహనిర్మాణ శాఖ మంత్రిగా, వరంగల్ జిల్లా ఇన్‌చార్జి మంత్రిగా సేవలందిస్తున్నారు.

### ప్రజాశ్రేయస్సే ధ్యేయంగా మున్ముందుకు..

2014-2019 మధ్య కాలంలో ఎంపీగా పని చేసిన అనుభవం కలిగిన పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ప్రస్తుతం



మంత్రి హెూదాలో బిజీ షెడ్యూల్‌లో ఉన్నప్పటికీ నిరంతరం ప్రజల శ్రేయస్సుకు కృషి చేస్తున్నారు. 'ప్రజల వద్దకే శ్రీనన్న' కార్యక్రమంతో జనానికి అందుబాటులో ఉంటూ.. అతి సాధారణ వ్యక్తి మాదిరిగానే ప్రజల వద్దకు వస్తుంటారు. సామాన్యుడిలా రోడ్లపైన ఉండే చిన్న చిన్న హెూటళ్ల వద్దకు వెళ్లి ప్రజలతో ముచ్చటిస్తూ.. వాళ్ల యోగక్షేమాలు ఆరా తీస్తూ.. ప్రజలే కేంద్రంగా ప్రజాపాలన సాగిస్తున్నామని మాటల్లో చెప్పడమే కాకుండా చేతల్లోనూ చేసి చూపిస్తున్నారు.

## బాలల హక్కులకు భంగం కలిగించద్దు

**వేద న్యూస్, వరంగల్ :**




బాలల హక్కులను పరిరక్షించే బాధ్యత సమాజంలో అందరిపై ఉందని జిల్లా బాలల సంక్షేమ సమితి సభ్యులు మరియు జాతీయ యువజన అవార్డు గ్రహీత డాక్టర్ ఆకులపెల్లి మధు పిలుపునిచ్చారు. జిల్లా బాలల సంరక్షణ విభాగం మరియు ఓరుగల్లు హెల్పింగ్ హాండ్స్ బోల్లికుంట సంయుక్త ఆద్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు బాలల హక్కులపై అవగాహన సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులుపూలా రవి అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా విచ్చేసిన డాక్టర్ ఆకులపెల్లి మధు మాట్లాడుతూ పౌరులకు ఉన్నట్టుగానే పిల్లలకు కూడా జీవించే హక్కు, అభివృద్ధి పొందే హక్కు, రక్షణ హక్కు మరియు భాగస్వామ్య హక్కులు ఉంటాయని అన్నారు. వారి హక్కులకు భంగం కలిగించిన, 14 సంవత్సరాల లోపు పిల్లలను పనిలో పెట్టుకున్న వారితో పని చేయించుకున్న, 18 సంవత్సరాల లోపు పిల్లలను ప్రమాదకరమైన పనిలో పెట్టుకున్న అలాంటివారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. శారీరకంగా మానసికంగా ఎదిగే వయసులో వారిని పనుల్లో పెట్టుకుంటే వారి ఎదుగుదల కుంటుపడుతుందని, వారి ఎదుగుదలకు బాటలు వేయవలసిన బాధ్యత అందరిపై ఉందని చెప్పారు. బాలల సంక్షేమ సమితి సభ్యులు బండ రామలీల మాట్లాడుతూ కిశోర దశ వయసులోనే ఇతరుల నుండి ప్రేమ ఆకర్షణ ప్రలోభాల పేరిట చాలా మంది అమ్మాయిలు మోసపోతున్నారని, అలాంటి విషయాల పట్ల అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. చైల్డ్ హెల్ప్ లైన్ అవుట్ రీచ్ వర్కర్ సుష్మ మాట్లాడుతూ బాలలకు ఏమైనా సమస్యలు ఉంటే 1098 టోల్ ఫ్రీ నెంబర్ కు కాల్ చేసి సమాచారం అందిచాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాలల పరిరక్షణ విభాగము అవుట్ రీచ్ వర్కర్ శ్వేత, ఉపాధ్యాయులు శ్రీధర్, కృష్ణ రెడ్డి, కుమార్, శివాజీ , జయశ్రీ, చందన, పిఈటి జన్ను బాబు, మరియు ఓరుగల్లు హెల్పింగ్ హ్యాండ్స్ స్వచ్ఛంద సేవ సంస్థ నిర్వాహకుడు మచ్చిక రాజు గౌడ్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బంగారం చోరీ కేసులో ఇద్దరి అరెస్ట్

**మొదటి పేజీ తరువాయి**

మడికొండ ఇన్స్పెక్టర్ పి.కిషన్, కాజిపేట ఇన్స్పెక్టర్ సుధాకర్ రెడ్డి, ధర్మసాగర్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్, కమలాపూర్ ఇన్స్పెక్టర్ హరికృష్, వంగర సబ్ -ఇన్స్పెక్టర్ దివ్య, మడికొండ సబ్-ఇన్స్పెక్టర్ రాజ్ కుమార్, హెడ్ కాన్స్టేబుల్ రామ్ చందర్, హెడ్ కాన్స్టేబుల్ రామనాథం, కాన్స్టేబుల్ రాకేష్, నాగరాజు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## భాషలెన్ని ఉన్నా మాతృభాషే మధురం

**వేద న్యూస్, హైదరాబాద్ :**

ఎన్ని భాషలు నేర్చి, ఎంత ఎత్తుకు ఎదిగినా మన భావాలను, ఆలోచనలను మాతృభాషలోనే ప్రకటించటానికి ఇష్టపడతామని అన్నారు సిటీ కాలేజీ ప్రిన్సిపాల్ ఆచార్య పి.బాల భాస్కర్ అన్నారు. అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవ రజతోత్సవాల సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక సదస్సులో ఆయన విద్యార్థులను, అధ్యాపకులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఒక రోజు ముందుగానే కాలేజీలో తెలుగు, హిందీ, ఉర్దూ, కన్నడ, మరాఠీ, మథుర, భోజ్ పురి, కోయ, గొండి, బంజారా, పంజాబీ, మలయాళం, ఒడియా, మైథిలి భాషల విద్యార్థులు తమ సంస్కృతి, తమ ప్రత్యేక పండుగలు, కుటుంబ సంబంధాలు, మానవ సంబంధాలు, సిటీ కళాశాలపై తమ అభిప్రాయం తదితర అంశాలను తమ మాతృభాషలో వ్యక్తీకరించారు.సిటీ కాలేజిలో తెలంగాణ రాష్ట్రంలోని 33 జిల్లాల విద్యార్థులు చదువుకొంటున్నారని, ఇదొక మినీ తెలంగాణగా గుర్తింపు పొందితే ఇవ్వాళ మాతృభాష దినోత్సవ సదస్సులో పధ్నాలుగు భాషల విద్యార్థులు పాల్గొని తమ తమ మాతృభాషలలో మాట్లాడటం అనిర్వచనీయమైన అనుభూతిని ఇచ్చిందనీ ప్రిన్సిపాల్ అన్నారు. ఇప్పుడు సిటీ కాలేజీని మినీ ఇండియాగా పేర్కొనవచ్చని, ఇటీవల కాలేజీని సందర్శించిన నాక్ బృందం కూడా ఈ అరుదైన విశేషాన్ని అభినందించిందని గుర్తు చేశారు.బహు భాషలకు నిలయమైన సిటీ కాలేజీలో చదువుకోవటం వలన, అనేక భిన్న సాంస్కృతిక, ప్రాపంచిక విశేషాలను తెలుసుకోగలుగుతున్నామని వక్తలుగా పాల్గొన్న విద్యార్థులు అభిప్రాయపడ్డారు. భిన్న సందర్భాలలో అనేక భాషలలో మాట్లాడినా ఇంట్లో అమ్మ భాషలో మాట్లాడితేనే సంతృప్తిగా ఉంటుందనీ అన్నారు. ఈ సందర్భంగా తెలుగు, హిందీ, ఉర్దూ భాషలలో పదప్రహేలిక, వీరివీరి గుమ్మడి పండు వీరి పేరేమి?, మీకు తెలిసిన సామెతలు, తారుమారైన పదం తదితర భాష సంబంధిత పోటీలను నిర్వహించారు. ఐక్యూయేసి ఆధ్వర్యంలో జరిగిన ఈ సదస్సును డా.జె.నీరజ నిర్వహించారు. ఈ సదస్సులో వైస్ ప్రిన్సిపాల్ డా.విప్లవ దత్ శుక్లా, డా.కోయి కోటేశ్వర రావు, అవధానం సుజాత, డా.సూర్యనారాయణ మూర్తి, డా.అనంత లక్ష్మి, డా.కమల సుధారాణి, డా.సుజాత అజ్మీరా, డా.రాజేంద్ర కుమార్, డా.అజరార్ ఉల్ హక్, డా.ఝాన్సీ తదితరులు పాల్గొన్నారు.



Edited, Printed, Published and Owned by Lingabatthini Krishna Printed at Bhavani Enterprises, H.No 16-6-198/B, Perukawada, Warangal, 506002, Telangana State. Published at H.No. 17-3-180, Near Rama Swamy Temple, Warangal Dist, 506002 Telangana State. Editor : Lingabatthini Krishna, Phone : 9701923260. e-Mail : vedhanews22@gmail.com. RNI No : TELTEL/2022/83073